# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 21, జూన్ 2023 | 16 పేజీలు





విద్య విషయంలో బెస్ట్ స్కూల్స్ ఎక్కడ ఉన్నాయంటే

# సిరిసిల్ల పేరు రావాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది
- కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నియోజకవర్గానికి అరపైసా తేలేదు
- చిరుద్యోగులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న ప్రభుత్వం మాది
- 8.5 కోట్లతో ఎల్లారెడ్డిపేటలో విద్యా క్యాంపస్ ప్రారంభం
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు

సిరిసిల్ల బ్యూరో/ ఎల్లారెడ్డిపేట, జూన్ 20, ప్రభాతవార్త: దేశంలో విద్యా విషయంలో బెస్ట్ స్కూల్స్ ఎక్కడ ఉన్నాయంటే సిరిసిల్ల అనే పేరు రావాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మంగళవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో 8.5 కోట్లతో అభివృద్ధి చేసిన విద్యా క్యాంపస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో వెయ్యి మంది దివ్యాంగులకు ఉపకరణాలను మంత్రి పంపిణీ చేశారు.

## గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు నిలయాలు



9లో...

## విద్య దినోత్సవంలో.. విషాదం

ట్రాక్టర్ కింద పడి ఆరోవ తరగతి విద్యార్థి మృతి



2లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కమాలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో విషాదం జరిగింది.
















# దేశంలో విద్య విషయంలో బెస్ట్ స్కూల్స్ ఎక్కడ ఉన్నాయంటే సిరిసిల్ల పేరు రావాలి

మొదటి పేజి తురువాయి..



అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ విద్యతోనే వికాసం...విజ్ఞానం లబిస్తుందని తరగతి గది నాలుగు గోడలు భారతదేశ భవిష్యత్తుకు మూల స్తంబాలని అన్నారు. విద్య ఉంటేనే ఆత్మవిశ్వాసం ఉంటుందని అది ఒక తరగతి కాదని ఒక విజ్ఞానపు గని అన్నారు. మారుమూల ప్రాంతాల పిల్లలు మంచి కంపనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారంటే సంతోషంగా ఉందన్నారు. ఒక్కతరం చదువుతూ ముందుకు వెళితే అందరు ముందుకు వెళుతారని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ గణనీయంగా పెరుగుతుందన్నారు. విదేశాలకు వెళినపుడు తెలంగాణ ప్రాంతానికి చెందిన పిల్లలు తనకు కలుస్తున్నపుడు గర్వంగా ఉంటుందని మంత్రి తెలిపారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడుతున్నారు. అమెరికాలోను నిరుపేదలు ఉన్నారని అక్కడ కూడ తిండికి తిప్పలు ఉన్నాయన్నారు. వ్యవస్థలో లోపాలు వెతకాలనుకుంటే ఎప్పటికి ఉంటాయని కానీ ఉన్నంతలో ఎంత మంచిగా చేశామో ఆలోచించాలని...ఆగం కావద్దని కోరారు. తెలంగాణ భూతల స్వర్గం అయిందని తాను అనడం లేదని చేయాల్సింది ఇంకా చాల ఉంది, ప్రభుత్వం నిబద్దత, చిత్తశుద్ది గురించి ఆలోచించాలన్నారు. గతంలో తండాలను ఎవరు పట్టించుకోలేదని నేడు కెసిఆర్ నాయకత్వంలో తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చుకోవడం జరిగిందన్నారు. 9 ఏండ్ల కిందట విద్యా, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాలు ఎట్లుండే...ఇప్పుడు ఎట్లుంది బేరీజు వేసుకోవలన్నారు. ఎవడో వచ్చి ఉదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వగానే మనం ఆగం కావద్దన్నారు. కేంద్రంలో బిజెపి అదికారంలో ఉన్నప్పటికి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నియోజకవర్గానికి అరపైసా సాయం కూడ చేయలేదని ఆరోపించారు. ఎంపికి చాతనయితే నవోదయ, త్రిబుల్ఐటి, సిరిసిల్లకు మెగా పవర్లూం క్లస్టర్ తేవాలని విద్యాతో పోటీ పడాలని కెటిఆర్ సవాల్ చేశారు. తాను ప్రజాస్వామ్యాన్ని నమ్ముతూ వచ్చినవాన్నని ప్రజల దయ ఉంటేనే ఎమ్మెల్యేగా పని చేస్తానన్నారు. ఎన్నికల్లో నేను మందు పోయ్య...పైసలియ్యానని అందరికి తెలుసునని తనకు ప్రజలపై విశ్వాసం ఉందన్నారు. తాను ప్రజలకు పనొకొచ్చే మనిషిని..ప్రజల కోసం పని చేస్తానని మంత్రి పెర్కొన్నారు. ప్రజలు కోరుకున్నాళ్లు ఒక్కడే ఉంటా ఒక్కడే పని చేస్తానని చెప్పారు. ప్రతి ఏటా రాష్ట్రంలో ఉండే దివ్యాంగులకు 1800 కోట్ల రూపాయలను సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 9 ఏండ్లలో 10 వేల 310 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. దివ్యాంగులు అడుగకున్న మన మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ 4016 రూపాయలకు పించన్ను పెంచడం జరిగిందన్నారు. దేశంలో చత్తీస్ఘడ్లో 200 రూపాయలు, కర్నాటకలో 1100, కేరళలో 1300, మధ్యప్రదేశ్లో 300, మహారాష్ట్రలో 300 రూపాయల పించన్ను మన పొరుగున రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయని కానీ రాష్ట్రంలో అడగకున్న వెయ్యి రూపాయలు పెంచిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. ఇలాంటి మంచి పనులు చేయాలంటే సిఎంలకు మంచి మనసుండాలన్నారు. రాష్ట్రంలో లక్షా 17 వేల విలువ గల వాహనాలను దివ్యాంగులకు ఉచితంగా ఇస్తున్నామని వారి కోసం రెండు కోట్ల మూల నిధిని కూడ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వివరించారు. అంగన్వాడి, ఆశాలు, సపాయి తదితర చిన్నచిన్న ఉద్యోగులను మన ప్రభుత్వం కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని మంత్రి తెలిపారు. చిన్న ఉద్యోగులకు ఇంకా జీతాలు పెంచాలని కోరిక ఉన్నప్పటికి కరోనా మూలంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బ తిందన్నారు. కరోనాతో లక్ష కోట్లు ఆర్థికంగా నష్టం జరిగినప్పటికి సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగలేదన్నారు. మంచి ముఖ్యమంత్రి కెసిఆర్ను దివ్యాంగులు కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన బాద్యత మీపై ఉందన్నారు. తిరిగి మూడవసారి కెసిఆర్ను ముఖ్యమంత్రిగా చేయాలని మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలకు టిఫైబర్తో అనుసందానం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాద్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎంఎల్సి రఘోత్తంరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు బందు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివితే లక్ష్యం సాధ్యం

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**



**మెట్పల్లి రూరల్ - ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదివితే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు, బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్కుమార్లు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన విద్యాదినోత్సవ్లో భాగంగా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాలీని నిర్వహించి పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డా.సంజయ్ ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్తో కలిసి పుష్పగుచ్చం, మెమోంటోలను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. మేడిపల్లి పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధికి మన ఊరు మన బడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి పాఠశాలల్లో అదనపు తరగతుల నిర్మాణం, పారిశుద్ధ్యం, విద్యుత్, నీటి వసతి, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్స్, కంపౌండ్ వాల్స్ తదితర వసతులను కల్పించడ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పట్టుదల, కృషి, ఏకగ్రాత, ఒక నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్ళితే వారికి పేదరికం అడ్డురాదని, ప్రతి ఒక్కరు వారి బలహీనతలను అధిగమించి పోటీతత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్లు పీసు తిరుపతిరెడ్డి, కోరెపు రవి, ఉపసర్పంచ్లు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్తులు పాల్గొన్నారు.

# విద్య దినోత్సవంలో.. ఘోర విషాదం

**ట్రాక్టర్ కింద పడి ఆరోవ తరగతి విధ్యార్థి మృతి**

మొదటి పేజి తురువాయి..

పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ తీస్తుండగా లైన్లో నుండి కిరాణం దుకాణంలోకి పరిగెత్తి బిస్కెట్ ప్యాకెట్ కొని తెచ్చుకుంటుండగా, వీధి కుక్కలు వెంటపడడంతో దిక్కులు చూడకుండా పరుగెత్తుకుంటూ వచ్చిన ఇనుగాల ధనుష్ (10) ట్రాక్టర్ కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే మర్రిపల్లిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదోవ తరగతి వరకు చదివిన ఇనుగాల ధనుష్ ఆ సమీపాన ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో ఆరోవ తరగతి ప్రవేశం కోసం వెళ్లగా గ్రామంలో ర్యాలీ అనంతరం జాయిన్ చేసుకుంటామని ముందుగా అందరు విధ్యార్థులతో లైన్లో రావాలంటూ ఉపాధ్యాయులు అనడంతో సంబరంగా ధనుష్ తోటి విధ్యార్థులతో విద్య దినోత్సవ ర్యాలీలో పాల్గొన్నాడు. ఇంతలో ఈ దుర్ఘటన జరగడంతో ధనుష్ తల్లిదండ్రులు స్వప్న-జయపాల్లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటికే హుటాహుటిన కమాలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికి లాభం లేకుండపోయింది. పాఠశాల నిర్వహకులు, అధికారులు బాధ్యతయుతంగా చర్యలు తీసుకోకపోవడంతోనే లైన్లో ఉండి ర్యాలీలో వెళ్తున్న విధ్యార్థి ధనుష్ బిస్కెట్ ప్యాకెట్ కోసం ఎలా బయటకు వెళ్తాడని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు..? పాఠశాల నిర్వహకుల తీరుపై మండలంలో సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది.

**హస్పిటల్లో విధ్యార్థి మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కౌశిక్...:** కమాలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు విధ్యార్థి ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన ఘటన తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమెమ్మల్సీ పాడి కౌశిక్రెడ్డి కమాలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ధనుష్ మృతిపై వివరాలు ఆరా తీసారు. వారి తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపిస్తామని ఎమ్మెల్సీ కౌశిక్రెడ్డి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. విధ్యార్థి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి.. బిజెపి ఎమ్మెల్యే ఈటల డిమాండ్..: కమాలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో జరిగిన విధ్యార్థి ధనుష్ మృతి బాధకరమని, పాఠశాల నిర్వహకుల నిర్లక్ష్యం మూలంగా ప్రమాదానికి దారితీసిందని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విధ్యార్థి ధనుష్ కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. విధ్యార్థి తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# అసెంబ్లీ ఎన్నికలకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి

**- బక్రీద్ సందర్బంగా భద్రత పరమైయిన ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**- నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని అదే విధంగా రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారీ క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో నమోదు అయిన కేసులు,గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులు వాటిపై చేసిన దర్యాప్తు విచారణ స్థితిగతులు అడిగారు.పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల దర్యాప్తులు,పురోగతిలు అడిగి తెలుసుకున్నారు.క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్,ప్లాన్ ఆఫ్ యాక్షన్ దర్యాప్తులో ఉండాలని నేరస్తులకు చట్ట ప్రకారం పడే శిక్ష తప్పించుకోకుండా రికార్డుల నిర్వహణ,సాక్ష్యాదారాలు సేకరణ ఉండాలని అన్నారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండి సమస్యాత్మక గ్రామాలను అధికారులు విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ సందర్శిస్తూ ప్రజలతో మమేకమౌతూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకోవాలని చర్యలు వివరించారు.జిల్లాలో పోలింగ్ కేంద్రాలు వాటిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు,నార్మల్ పోలింగ్ కేంద్రాలలో ,ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని పోలింగ్ కేంద్రాలు వాటి స్థితిగతులు భౌగోళిక పరిస్థితుల గురించి పోలింగ్ కేంద్రం వద్ద ఎంత మంది పోలీస్ భద్రత అవసరమో తెలియజేయాలని సూచించారు.రాబోవు బక్రీద్ సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,గోవుల అక్రమ రవాణా,గోవధను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.సంతలో కొనుగోలు చేసిన పశువులకు సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య,రవాణాకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.గోవుల రవాణా జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే సాకుతో బృందాలుగా ఏర్పడి అల్లర్లకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా పోలీస్ శాఖ నిర్వహించిన సురక్ష దినోత్సవం,తెలంగాణ రన్ వంటి కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి మెమోంటోతో సత్కరించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రరెడ్డి, రవీంద్రకుమార్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,సిఐలు నటేష్, లక్ష్మినారయణ, ఆరిఫ్ అలీఖాన్, కోటేశ్వర్, ప్రవీణ్కుమార్, ఆరై వామనమూర్తి, ఎస్సైలు డిసిఆర్బీ ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో జర్నలిస్టుల గుర్తింపు ఏది

-- రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులను మర్చిపోయారు

-- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మండల అధ్యక్షులు సుదర్శన్

ఓదెల, ప్రభాత వార్త:

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న దశాబ్ది ఉత్సవాల్లో గత రెండవ తేది నుండి ఇప్పటి వరకు జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల్లో జర్నలిస్టుల ఊసే ఎత్తకపోవడం చాలా బాధకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మండల అధ్యక్షులు పని సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో మీ ఉద్యమానికి ఊపిరి పోసిన వారు కలం కార్మికులు కాదా...??? ఈ దశాబ్ది ఉత్సవాల్లో జర్నలిస్టుల పై ఇంత చిన్నచూపు ఎలా వర్తించుకుని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులను విస్మరించడం ఎంత వరకు సమంజసం కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశలు శ్రమించి ఎంతో పోరాటంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నాడు సిఎం కేసీఆర్ మాట్లాడిన మాటలవి దశాబ్ది ఉత్సవాల్లో జర్నలిస్టులను గుర్తించకపోవడం చాలా బాధకరమని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి ప్రతి విషయాన్ని తన కలంతో అదే విధంగా ఎలక్ట్రానిక్స్ మీడియా



సాధనతో ప్రజల ముందు కు పెట్టి ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాన్ని ప్రజలకు ఓటుకు సహకరించిన విలేకరులను గుర్తించకపోవడం విచారకరమని, జర్నలిస్టు తమదైన శైలిలో గల్లి నుండి ఢిల్లీ వరకు ప్రత్యక్షంగా పరోక్షంగా రాష్ట్ర సాధనలో పోరాటాలు చేసిన అమరులైన జర్నలిస్టులు కూడా ఎందరో ఉన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో తూటాలు దెబ్బలు, లాఠీ దెబ్బలు చవి చూసిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారని అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి రాష్ట్ర సాధనలో ముందున్న కలం, ఎలక్ట్రానిక్ మీడియా కార్మికులపై ప్రభుత్వానికి అలసత్వం ఎందుకు మాపై ఎందుకు ఈ చిన్న చూపు అని, నేడు జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో వారి స్థానం ఎక్కడ కనబడటం లేదని, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు జర్నలిస్టులపై ఏది మీ విజ్ఞత ఏది మీ సమన్వయం, రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులనే మరచిపోతున్నారని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించాం కానీ తెలంగాణ రాష్ట్రంలో నేడు జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో జర్నలిస్టుల స్థానం మాత్రం మారలేదని, ప్రజా ప్రతినిధులతో రాజకీయ నాయకులు, అధికారులు, జర్నలిస్టులకు కనీసం మర్యాద ఇవ్వకపోవడం చాలా బాధకరమని అన్నారు. కనీసం ఉద్యమకాలంలో పనిచేసిన జర్నలిస్టులను కూడా గుర్తించే ఆలోచన లేని నేటి ప్రభుత్వం ఏమవుతుందని, ఈ సమాజం ఎటు పోతుందని, ఈ పాలన జర్నలిస్టుల కుటుంబాల సభ్యులు, బంధువులు కూడా ఓటర్లు అని గుర్తుంచుకోవాలన్నారు.

## ఓదెలలో దశాబ్ది ఉత్సవాల్లో మన ఊరు - మన బడి పాఠశాలల ప్రారంభోత్సవం





ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవములలో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యాదినోత్సవంను పురస్కరించుకుని వివిధ గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతి ప్రజల్వన చేసి పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓదెలలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గుండ్లపల్లి, భీమరపల్లి గ్రామ పరిధిలోని మన ఊరు మన బడి పాఠశాలలను ఎంపిపి రేణుకా దేవి, తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంఈవో రాజయ్య, సర్పంచులు పులుగు తిరుపతి, కలవెల్లి సరిత, రవి, ఎంపిటిసిలు ఆరెల్లి సరోజన మొండయ్య, ఐరెడ్డి సరోజన, కిషన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణుకా దేవితో పాటు పలువురు మాట్లాడుతూ.... పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వివరిస్తూ విద్యార్థుల సౌకర్యం కొరకు త్రాగునీరు ప్రహరీ గోడ మరుగుదొడ్లను విద్యుత్ లైట్లు, గ్రీన్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్ పనులు డిజిటల్ తరగతులు, తరగతి గదిలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండి. జావిద్, ఎంపివో అబ్దుల్ వాజీద్, ఏఈ సమ్మిరెడ్డి, ఉప సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, కుమార్, ఎస్ఎంఎస్ చైర్మన్లు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, సదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల టీచర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

-- ఎంఈవో ఆరెవల్లి రాజయ్యకు ప్రశంస పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే......

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు ఓదెల మండల ఎంఈవో ఆరెపల్లి రాజయ్యను శాలువాతో సన్మానించి వారికి ప్రశంస పత్రంతో పాటు మొక్కను అందజేసి రాజయ్యను అభినందించారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం..

- సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

రుద్రంగి, ప్రభాతవార్త :;

; విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు. మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కస్తూరా గాంధీ పాఠశాల వద్ద 7 లక్షల 33 వేల రూపాయలతో 3 ఫేజ్ లైన్‌తో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మండలంలో లూజ్ వైర్లు, డ్యామేజ్ పోల్స్ స్థానంలో నూతన పోల్స్ వేయడం జరుగు తుందన్నారురు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సహకారంతో విద్యుత్ సమస్యలను పరిష్క రించడానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కంటె రెడ్డి, సర్పంచ్ తర్రె ప్రభలత, సెస్ ఏఈ రాకేష్‌రెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మంకు వినత, నాయకులు నాయకులు గంగం మహేష , తర్రె మనోహర్, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, కాదాసు లక్ష్మణ్, దాసరి గంగారాజం, పోగుల నర్సయ్య, పూదరి శ్రీనివాస్, పిడుగు లచ్చిరెడ్డి, యాదయ్య, అభిలాష్, పాల నర్సయ్య, రాజేశంలతో పాటు ఉపాధ్యాయినీలు, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్లల్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు...

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్లల్ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. అలాగే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు రాగి జావా పంపిణీ చేశారు. పాఠశాల గ్రంథాలయ కార్నర్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాద రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ లాక్య, గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, ఎంపిటిసి మాదాసు కవిత ప్రసాద్, ఉపసర్పంచ్ పులి మంజుల మనోహర్, ఎస్ఎంసి చైర్మన్‌లు కుసుంబ జనార్ధన్, మధు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతులు ప్రారంభించిన జడ్పిటిసి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిజిటల్ తరగతులను చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన విద్యా వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు. జోగాపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కూడా జడ్పీటీసీ పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మీనారాయణ, మ్యాకల పర్శరాములు, ఎంపిటిసి మ్యాకల గణేష్ నాయకులు లోకోజీ సతీష్, గొర్రె నందు, చంటి ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు డబ్బులు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని యువజన కాంగ్రెస్ నాయకుల భిక్షాటన

తంగళపల్లి, ప్రభాతవార్త :




తంగళపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు ఆధ్వర్యంలో రైతుల ఖాతాల్లో వడ్ల కొనుగోలు డబ్బులు వెంటనే జమ చేయాలని మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలు కావస్తున్న వడ్ల కొనుగోలు డబ్బులు రైతుల ఖాతాలో జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకుంటే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ తరపున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్, ఆరెపల్లి బాలు, ఎడ్ల తిరుపతి, చిలుక శ్రీనివాస్, యోగి, సలీం, ఉమాశంకర్, విజయ్, సూర్య, విక్కి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో తెలంగాణ విద్యాదినోత్సవం వేడుకలను ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కస్తూర్బాగాంధీ పాఠశాల, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, ఎంపీడీవో శంకర్, సర పంచులు తర్రె ప్రభలత, అల్లూరి మానస, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమీల



బేగం, ప్రధానోపాధ్యాయులు అంబటి శంకర్, స్పెషల్ ఆఫీసర్ మంకు వనిత, నాయకులు గంగం మహేష్, తర్రె మనోహర్, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, కాదాసు లక్ష్మణ్, దాసరి గంగరాజం, పోగుల నర్సయ్య, పూదరి శ్రీనివాస్, పిడుగు లచ్చిరెడ్డి, యాదయ్య, అభిలాష్, పాల నర్సయ్య, రాజేశంలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు హంగామా

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు, జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కష్టపడి సాధన చేస్తే ఉద్యోగాలు సులభంగా సాధించి తల్లితండ్రుల ఆశలను నిలపాలని, డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు కూడా ఉండడం వలన రాబోయే ఎన్నికల్లో ఓటును అమ్ముకోకుండా ప్రతిభ, సేవ చేసే వాళ్లని ఎన్నుకొని బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్‌కుమార్, కొత్త రాజు, లక్ష్మీభవాని, కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమా...

## - ఎమ్మెల్యేకు సవాల్ విసిరిన ఆది శ్రీనివాస్...

*వేములవాడ, ప్రభాతవార్త :*

అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబడడం లేదని ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడడం అవివేకమని, అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమా అని ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. రాజన్న ఆలయానికి 100 కోట్లు ఏడాదికి ఇస్తానని ఇవ్వ లేదని కేసీఆర్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మూడవరోజున ఆలయంలో 8 బెల్లం ముద్దలు పంపిణీ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఎలా ఉందో దేవాలయం ప్రస్తుతం అలానే ఉందని అన్నారు. అభివృద్ధి లేదంటే మీరు ఎందుకు ఉలికిపడుతున్నారని పేర్కొన్నారు. దేవాలయానికి ఏటా వంద కోట్లు, ముంపు గ్రామాలకు డబుల్ బెడ్‌రూం మంజూరు చేయలేనిది వాస్తవమే కదా అన్నారు. తెలంగాణ కోసమే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే రాజీనామా చేసినా అన్నారు కానీ తన పక్కన అసిస్టెంట్ మాత్రం ఆంధ్రా కాదా, మరి తన రాజీనామా తెలంగాణ కోసమా ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం



వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, తోట లహరి, వంగ పర్శరాం, వస్తాది కృష్ణ, నాగుల విష్ణు, కోయల్ కార్ మస్తాన్, దాడి మల్లేశం, దేవరాజం, ఆగయ్య, మహేష్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు వేసుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని సంగెం రోడ్డు జంబిగద్దె పక్కన గల ప్రభుత్వ భూమి సర్వే నెం.923లో 52ఎకరాల స్థలంలో దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ తరగతులకు చెందిన ఇండ్లు లేని నిరుపేదలందరు గత 71రోజుల నుండి గుడిసెలు వేసుకొని స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నామని, ఇట్టి స్థలాన్ని పూలే అంబేద్కర్‌గా పేరు పెట్టుకున్నామని, మేమంత మండల రెవెన్యూ పరిధిలోని స్థానికులమే ప్రధానంగా బీడీ, భవన, నిర్మాణ, హమాలీ, ఆటో, ట్రాలి, వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ మా కుటుంబ జీవనాన్ని వెల్లదీస్తున్నామన్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని పూలే అంబేద్కర్ నగర్‌లో నివసిస్తున్న మా నిరుపేదలందరికీ ఇంటి స్థలాలకు హద్దులు నిర్ణయించి, పట్టాలు ఇచ్చి కరెంటు, నీటి సౌకర్యం కల్పించాలని తహశీల్దార్‌నుకోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ గుమ్మడి రమేష్, తిరుపతినాయక్, రజియాసుల్తానా, నాగరాజు, యశోద, మమతలతో పాటూ మహిళలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు...

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయం అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య, ఎంపీపీ పడగల మానస, సర్పంచ్ అంకారపు అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల యువతకు మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఎంపిడివో లచ్చాలు, స్థానిక నేతలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న మండల యాదవ సంఘం ఎన్నికలు...

### - గౌరవ యాదవ సంఘం అధ్యక్షుడు గోట్ల ఐలయ్య యాదవ్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని మండల యాదవ సంఘం భవనంలో మండల యాదవ సంఘం పాలకవర్గం సమావేశం జరిగింది. ఇందులో ఇప్పుడు కొనసాగుతున్న మండల యాదవ సంఘం పాలకవర్గం గడువు ముగిసినందున ఈ నెల 30న మండల యాదవ సంఘం ఎన్నికలు నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 23వ తేదీన నామినేషన్లు, 25వ తేదీన నామినేషన్లు ఉపసంహరణలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మండల యాదవ సంఘం నేతలు గమనించాలని యాదవ సంఘం నాయకులు కోరారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానాలలో విద్యాదినోత్సవ వేడుకలు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో విద్యాదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాలను గుర్తిస్తున్నాము, పదాలను చదువుతున్నాము, ఆటపాటలు నేర్చుకుంటున్నాము అనే ప్లెక్సీని విద్యార్థులు ప్రదర్శిస్తూ గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి మానస, తిరుపతి, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, విడిసి చైర్మన్ గోపిడి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి చేరికలు

### బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డా.భోగ శ్రావణి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణం మంచినీళ్ల బావి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బండపెల్లి మల్లీశ్వరి, మహిళలు పెద్దఎత్తున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపిలో చేరిన మహిళ సోదరిమణులకు,సోదరులకు బిజెపి కండువా కప్పి సాధారంగా స్వాగతం పలకడం జరిగింది.ఈ వలసలు కాంగ్రెస్,బిఆర్ఎస్ నుంచి బిజెపిలోకి పెద్ద ఎత్తున కొనసాగుతాయని రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం,జగిత్యాలలో బిజెపి జెండా ఎగరవేయడం కాయం,మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ బిజెపి మాత్రమే రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,పట్టణ జనరల్ సెక్రెటరీ సిరికొండ రాజన్న,బిజెవైయం ఉపాధ్యాక్షులు మెరుగు ఉమేష్,ఎస్సీ మోర్చా అద్యక్షులు నక్క జీవన్,ఎక్కలదేవి మల్లేషం,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగుల రామ్‌గోపాల్ జన్మదిన వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



టీయూడబ్ల్యూజే హెచ్-143రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, సీనియర్ పాత్రికేయులు సురేష్‌ల జన్మదిన వేడుకలను ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ నిండునూరేళ్లు చల్లగా ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం యాచకులకు రెండు పూటలా భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శికారి రామకృష్ణ, ఆకుల మల్లికార్జున్, అంజుగౌడ్, సాజిద్‌లతో పాటూ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## సీనియర్ సిటిజన్స్ నేత్ర దానం

### అంగీకార పత్రాలు అందజేత


*జగిత్యాల,ప్రభాతవార్త :*

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేత్రదాన సంకల్పం నిర్వహించారు.మంగళవారం హౌజింగ్ బోర్డు కాలనీలో ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల సందర్భంగా 36 మంది సీనియర్ సిటిజన్స్ నేత్ర దానానికి అంగీకరిస్తూ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌కు అంగీకార పత్రాలు అందించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణ వారోత్సవాల సందర్భంగా తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలు మేరకు నిర్వహిస్తున్న వివిధ చైతన్య కార్యక్రమాల్లో భాగంగా నేత్రదానం పట్ల తప్పుడు మూఢ నమ్మకాలను తొలగించడంతో సీనియర్ సిటిజన్స్ సైతం నేత్రదానానికి ముందుకు వస్తున్నారని,స్వచ్ఛంద సంఘాలు ప్రచార కార్యకర్తలుగా మారాలని కోరారు.నేత్ర దానానికి అంగీకార పత్రాలను అందించిన వారిని సంఘం తరపున మెమోంటోలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు జీఆర్ దేశాయ్,మున్సిపల్ కౌన్సిలర్లు పంబాల రాంకుమార్,కూసరి అనిల్‌కుమార్,సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి,బొల్లం విజయ్,ఎండి యాకూబ్,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,నాయకులు మానాల కిషన్,పి.అశోక్‌రావు,కొయ్యడ సత్యనారాయణ, నారాయణ, ప్రేమ్ సాగర్, ప్రసాద్, పబ్బా శివానందం, సింగం గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జనసేనపార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం

### నియోజకవర్గ ఇంచార్జీ బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో చేరికలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల నియోజకవర్గంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమిష్టి కృషితో బలంగా ముందుకెళ్లాలని ప్రణాళికతో ముందుకెళ్లాలని ఏ సమస్య వచ్చినా కార్యకర్తలందరికీ అండగా ఉంటానని జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ బెక్కం జనార్ధన్ అన్నారు.పార్టీ విధివిదానాలు రాబోవు రోజుల్లో రాయికల్ మండలం పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని అన్నారు.పల్లెపల్లె నా జెండా నిర్మాణ కార్యక్రమాలతో ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ చేసే సేవా కార్యక్రమాలు నచ్చి ఆకర్షితులై 50 మంది వీర మహిళలు జన సైనికులు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో చేరారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండలంలోని పార్టీ కార్యకర్తలు మల్లికార్జున్ శివకుమార్ బాబు,సింగాని నరేష్,రాకేష్,పవన్,శ్రీను,తిరుపతి వెంకటేష్,మండల అధ్యక్షులు బొల్లి రాము,వీర మహిళల విభాగం మోగులోజి విజయ సాతారం పద్మ,పొల్లం స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే సర్కార్ ధ్యేయం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

కార్పొరేట్ స్థాయిలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా సర్కార్ పాఠ శాలలో అన్ని వసతులు సమకూరుస్తున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకలను బంగారుగూడ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

## జెడ్పి సమావేశంలో గల్ఫ్ అమరులకు సంతాప తీర్మానం ఆమోదించాలి

### గల్ఫ్ అమరులను స్మరించి గౌరవించండి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణను పురస్కరించుకొని ఈనెల 22న జరుగునున్న జగిత్యాల జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో గల్ఫ్ దేశాలలో అమరులైన తెలంగాణ కార్మికులకు సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని గల్ఫ్ జెఎసి బృందం మంగళవారం మన్నెగూడెం గ్రామంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గల్ఫ్ జెఎసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్,ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల వినతిపత్రంపై సంతకాలు చేశారు.నీళ్ల,నిధులు,నియామకాలు,బొగ్గుబాయి



బొంబాయి,దుబాయి అనే నినాదాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 జూన్ 2 నుండి ఇప్పటి వరకు గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణకు చెందిన 1,800కిపైగా కార్మికులు గల్ఫ్ దేశాలలో మృతి చెందారు.2014 కంటే ముందు కూడా వేలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో అమరుల య్యారు.ఎడారి దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులు తాము సంపాధించిన సొమ్మును విదేశి మారకద్రవ్యం రూపంలో స్వదేశానికి పంపిస్తున్నారు.దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల బలోపేతంలో భాగస్వాములవుతున్నారు. దేశ సరిహద్దులో పనిచేసే సైనికుల తరహాలోనే వీరు కూడా కుటుంబాలను వదిలి దూర తీరాలకు వెళ్లి మాతృభూమి రుణం తీర్చుకుంటున్నందున వారిని సర్మించి సంతాప తీర్మానం చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్రం ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలి.ప్రవాసి భారతీయ భీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద భీమా పథకంలో సహజ మరణంను కూడా చేర్చాలని కోరారు.

## లైబ్రరీలు విజ్ఞాన కేంద్రాలు

### గల్ఫ్ అమరులను స్మరించి గౌరవించండి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణను పురస్కరించుకొని



ఈనెల 22న జరుగునున్న జగిత్యాల జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో గల్ఫ్ దేశాలలో అమరులైన తెలంగాణ కార్మికులకు సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని గల్ఫ్ జెఎసి బృందం మంగళవారం మన్నెగూడెం గ్రామంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గల్ఫ్ జెఎసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్,ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల వినతిపత్రంపై సంతకాలు చేశారు.నీళ్ల,నిధులు,నియామకాలు,బొగ్గుబాయి బొంబాయి,దుబాయి అనే నినాదాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 జూన్ 2 నుండి ఇప్పటి వరకు గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణకు చెందిన 1,800కిపైగా కార్మికులు గల్ఫ్ దేశాలలో మృతి చెందారు.2014 కంటే ముందు కూడా వేలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో అమరుల య్యారు.ఎడారి దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులు తాము సంపాధించిన సొమ్మును విదేశి మారకద్రవ్యం రూపంలో స్వదే





శానికి పంపిస్తున్నారు.దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల బలోపేతంలో భాగస్వాములవుతున్నారు. దేశ సరిహద్దులో పనిచేసే సైనికుల తరహాలోనే వీరు కూడా కుటుంబాలను వదిలి దూర తీరాలకు వెళ్లి మాతృభూమి రుణం తీర్చుకుంటున్నందున వారిని సర్మించి సంతాప తీర్మానం చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్రం ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలి.ప్రవాసి భారతీయ భీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద భీమా పథకంలో సహజ మరణంను కూడా చేర్చాలని కోరారు.

## ప్రజా సంక్షేమం కోసమే మేము పనిచేస్తున్నాం

### స్వార్థ రాజకీయం కోసమే ప్రజల్లో విషం చిమ్ముతున్నారు. జీవన్‌రెడ్డిపై మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

నీతి నిజాయితీగా 30 సంవత్సరాలుగా నేను ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుంటే స్వార్థ రాజకీయాల కోసం రాజకీయాల్లో అనుభవజ్ఞులైన జీవన్‌రెడ్డి ప్రజల్లో విషం చిమ్ముతు,అసత్యారోపణలు చేస్తున్నాడని జీవన్‌రెడ్డిపై మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతున్న అబద్ధపు మాటలను మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చినట్లయితే ఎన్నికల్లో పోటీ చేయనని అన్న జీవన్‌రెడ్డి సవాళ్లను మంత్రి స్వీకరించారు.సమయం స్థలం చెప్పాలని,జగిత్యాల నడి బొడ్డునా ఎక్కడికైనా నేను రావడానికి సిద్దంగా ఉన్నానని మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతి సవాల్ విసిరారు.40



సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు 9 గంటలు అయిన కరెంటు ఇచ్చిందా అని సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత 66 లక్షల ఎకరాల్లో ఎక్కడైనా కరెంటు లేక ఎండిపోయిన దాఖాలు చూపిస్తే అక్కడికి వచ్చి మీరు నిర్ణయించిన రైతులతోనే సమావేశం ఏర్పాటు చేస్తానని మంత్రి అన్నారు.66 లక్షల ఎకరాల్లో 3 కోట్ల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.విద్యుత్ షాక్‌కు గురై ,కల్తీ విత్తనాలతో ఎంతో మంది ప్రాణాలు వదిలారని కనీసం యూరియా దొరకని పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పడిందని అన్నారు.42 వేల మందికి దళితబంధు పంపిణీ చేశామని,మళ్లీ జూలైలో ప్రారంభమవుతుందని,ఎస్సీ యాక్ట్ నూతన చట్టం కింద రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లుగా మంత్రి తెలిపారు.1.32 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని,కాంగ్రెస్ హాయంలో కనీసం 10 వేల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు.ఇంకా 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 48 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నామన్నారు.కేంద్రం వరిదాన్యం కొనుగోలు చేయమని చెప్పినా కూడా తెలంగాణ ప్రభుత్వం కొన్నదని గుర్తు చేశారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలో 80 శాతం ప్రతి ఇంటికి నీరు అందిస్తున్నామని ఏదో 4 రోజులు నీళ్ల రాకుంటే ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తావా అని అన్నారు.ఇకనైనా అనవసర అసత్య ఆరోపణలు మానుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎఎంసి చైర్మన్,ప్యాక్స్ చైర్మన్‌లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## ఘనంగా సినీ డైరెక్టర్ సంపత్ నంది జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఓదెల గ్రామానికి చెందిన ప్రముఖ సినీ డైరెక్టర్ సంపత్ నంది జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో సంపత్ నంది పేరునా అభిషేకాలు, అర్చనలు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని రానున్న రోజులలో మరిన్ని సినిమాలు తీసి విజయాలు సాధించి వారు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ నంది ఫ్యాన్స్ అధ్యక్షులు గడిగొప్పుల సంతోష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ కమిటి డైరెక్టర్ కనికి రెడ్డి సతీష్, ఫౌండేషన్ అధ్యక్షులు మెరుగు భీష్మచారి, మెడికల్ షాప్ ప్రసాద్, బీరం రవి, డాక్టర్ చెరుకు తిరుపతి, వాసాల రమేష్, రాచర్ల కుమార్, సంపత్ నంది ఫ్యాన్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందుర్తిలో దశాబ్ధి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రధానోపాధ్యాయులు జెట్టి రాధ, గ్రామ సర్పంచులు అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, తెలుసూరి కొమురయ్య, రైతు బంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, విద్యార్థులు ప్రధాన రహదారుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని వారన్నారు. సిఎం కేసీఆర్ మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టారని విద్యార్థుల సౌకర్యాల కోసం గదుల నిర్మాణం, మంచినీటి సౌకర్యం, గ్రంథాలయ పుస్తకాలు, ఫర్నిచర్, విద్యార్థుల సౌకర్యం కోసం మొదలగు 12 అంశాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేషధారణలో మంచి ప్రదర్శన కనబరిచారు. అనంతరం రైతుబంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్ తో పాటు 8 మందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 25న డిడిఎన్ అర్చకుల సమావేశం

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ధూప దీప నేవేద్య (డిడిఎన్) ఆర్చకుల సమా వేశాన్ని ఈనెల 25న నిర్వహి స్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ శర్మ, ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసే ఈ సమావేశంలో జిల్లా డిడిఎన్ అర్చకుల నిర్ణయం మేరకు నూతన జిల్లా కమిటి ఎన్నుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆలయాల్లో డిడిఎన్ పథకం కింద పనిచేస్తున్న అర్చకులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్

**- కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**- ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్**

**- ముత్తారంలో ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు**

ముత్తారం, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ముత్తారం మండలంలోని ముత్తారం కెజిబివి, అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్, ముత్తారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కెజిబివి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్.కమల చేతుల మీదుగా జ్యోతి ప్రజల్వన చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పిహెచ్ఎస్ అడవీ శ్రీరాంపూర్ పాఠశాలలో హెడ్మాస్టర్ పెర్కారి శ్రీధర్ రావు అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాగి జావా, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. అదే విధంగా ముత్తారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయురాలు ఇ.హైమావతి ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, రాగి జావా పంపిణీ చేశారు. కెజిబివిలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిహెచ్ఎస్ అడవ శ్రీరాంపూర్‌లో సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, ముత్తారం జడ్పిహెచ్ ఎస్‌లో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు మాట్లాడారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపుదిద్ధిందని, మన ఊరు మన బడితో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా చల్లూరు హైస్కూల్ లో విద్యా దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరులో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం చంద్రకళ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, నినాదాలతో హోరెత్తించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ... పాఠశాల ప్రగతి నివేదికను విద్యార్థుతులకు చదివి వినిపించారు. గత 10 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలుసాధిస్తూ ఐఐటి లో సీట్లు కైవసం చేసుకుంటున్నారని తెలిపారు. ఎంపిపి మాట్లాడుతూ.... మన ఊరు మన బడి ప్రభుత్వం పాఠశాలలను ప్రత్యక్షంగా బలోపేతం చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించిన సౌకర్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్య, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, మాజీ సర్పంచ్ పెద్ది మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

**- ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్**

**- బిఎల్‌ఓలతో సమావేశం**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్ బిఎల్‌ఓలకు సూచించారు. ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ కె.వరంధన్ బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఒక్క కుటుంబంలోని వారి పూర్తి వివరాలను రికార్డు చేయాలని సూచించారు. ఓటరు కార్డు సవరణ ప్రక్రియపై కూడా వారికి వివరించాలని తెలిపారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, సూపర్ వైజర్ రాజిరెడ్డి, ఆపరేటర్ రాంమ్మూర్తి, బిఎల్‌ఓలు శోభారాణి, సత్యవతి, సుజాత, రమాదేవి, సతీష్, శివ, అయోధ్య, రాజు, లలితమ్మ, లక్ష్మి, రాజమ్మ, సరోజన, స్వాతి, సదానందం తదితరులున్నారు.

# సంబురంగా విద్యాదినోత్సవం వేడుకలు

తిమ్మాపూర్ ప్రభాత వార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ మండల పరిధిలోని, నుస్తూలపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యాదినోత్సవం వేడుకలు సంబురంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ,విద్యార్దులు, ఉపాద్యాయులు గ్రామాలోని అన్ని వీధుల గుండా ప్లకార్డ్సు పట్టు కొని విద్య యొక్క ఆవష్యకతను తెలిపే నినాదాలు చేస్తూ విద్యార్దులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రధానో పాద్యాయులు జాతీయ జెండాను ఎగుర వేసి, పాఠశాల ఆవరణలో విద్యార్దుల తల్లిదం డ్రులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. నల్లగొండ, మహాత్మా జ్యోతీబాపులే పాఠశాలలో జరిగిన విద్యా దినోత్సవం వేడుకల్లో మండల



అద్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా అందిస్తున్నారని అన్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యాపుస్తకాలు,నోటు బుక్స్,రెండు జతల యూనిఫామ్స్‌ను ప్రదానోపా ద్యాయులు,సర్పంచ్‌లు,విద్యాకమీటి మెంబర్లతో కలిసి సంయుక్తంగా అందజేశారు .అనంతరం పదవ తరగతి,ఇంటర్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్దులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్ లక్ష్మణ్ రావు,సర్పంచ్ రావుల రమేష్,దన్నమనేని శోభ నర్సింరావు,యంపీడీఓ రవిందర్ రెడ్డి, యస్ యం సీ చైర్మన్ ఆర్.అంజలి, ఉపాద్యాయులు విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

# కులవృత్తుల వ్యక్తుల కష్టాలు..

-సర్టిఫికేట్ల కోసం ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు

-అందుబాటులో లేని ఆర్ఐలు

-మొరాయిస్తున్న సైట్‌లు

-అధికారుల మధ్య కొరవడిన సమన్వయం

-ప్రజల ముందే వాగ్వాదానికి దిగిన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్

కోనరావుపేట,ప్రభాతవార్త





'దేవుడి వరమిచ్చినా, పూజారి కరుణించలేనట్టూ' అనే చందంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ఆదుకునేందుకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. ప్రతి కుల వృత్తులకు ఒక్కరికి రూ.లక్ష వరకు ఆర్థిక సాయం చేస్తామని. ఆయా కుల వృత్తుల వారు కులం, ఆదాయం సర్టిఫికేట్లతో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో అర్హులైనా కులవృత్తుల వారు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పక్షం రోజులుగా సర్టిఫికేట్ల కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా, ఆ పరిధిలో గల కులవృత్తుల వారు ప్రభుత్వం అందించే సాయం పొందేందుకు ప్రయత్నాలు చేపట్టారు. అందులో భాగంగా సర్టిఫికేట్ల కోసం మీ సేవా, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. కార్యాలయంలో ఇద్దరు ఆర్ఐలు విధులు నిర్వహించాల్సి ఉండగా, ఒక్కరూ కూడా అందుబాటులో లేకపోవడంతో సర్టిఫికేట్ల జారీ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. దీంతో గుట్టలగా సర్టిఫికేట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మంగళవారం కులవృత్తుల వారు దరఖాస్తు చేసుకునేందుకు ఆఖర్ తారీఖ్ కావడంతో పొద్దున నుంచి సాయంత్రం వరకు కార్యాలయం ముందు పడిగాపులు పడ్డారు. అదేవిధంగా ములిగే నక్క పై తాటికాయ పడ్డట్టుగా, సైట్ మొరాయించడంతో మరింతా సర్టిఫికేట్ల జారీలో జాప్యం చోటు చేసుకుంది. అధికారులు సమన్వయంతో పని చేయాల్సి ఉండగా, సర్టిఫికేట్ల జారీ విషయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ కులవృత్తుల వారి ఎదుట వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు పని తీరును మండల ప్రజలు తప్పుబడుతున్నారు. పలుపురు సర్టిఫికేట్ల కోసం కార్యాలయంకు వస్తే, డిప్యూటీ తహసీల్దార్ మాత్రం సెల్‌ఫోన్‌లో సోషల్ మీడియా చూసుకుంటూ బిజీగా మారిపోయాడు. పొద్దున వచ్చిన తమకు సర్టిఫికేట్లు జారీ చేసే విషయంలో అధికారులు గోడవకు దిగడం, సోషల్ మీడియాలో బిజీగా ఉండడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సర్టిఫికేట్ల జారీలో జాప్యం చోటు చేసుకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు ఒక్కరైనా ఆర్ఐ కార్యాలయంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యా,వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్ద పీట

-జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త





విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండలంలోని కనగర్తిలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు,మనబడి నిర్మించిన క్లాస్ రూమ్‌లు, కిచెన్ షెడ్‌లను ప్రారంభించి, విద్యార్థులకు రాగి జావాను అందించారు.అనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ప్రారంభించి,మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు మన ఊరు,మన బడి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో భాగంగా 172 ప్రభుత్వ పాఠశాలలను ఎంపికగా, అందులో కోనరావుపేటలో 16 పాఠశాలలను ఎంపిక చేశారని అన్నారు. మొదటి విడతలో సుమారుగా రూ. 4 కోట్ల 70 లక్షలతో పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రికింగ్ వాటర్,టాయిలెట్స్, అదరపు తరగతి గదులు, కాంపౌడ్ వాల్స్, ఇంగ్లీష్ మీడియం ఉన్నట్టే అన్ని ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా పల్లె పల్లెకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. అన్ని రంగాల వారిని అభివృద్ధి చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్‌లు పోకల రేఖ,సంతోష్,అనుపాటి భారతి, ఎంపీటీసీలు చారి, లక్ష్మి, ప్యాక్స్ చైర్మన్‌లు బండనర్సయ్య, సంకినేని రామ్మోహన్‌రావు,ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, ఎంపీడీవో రఘుపతి, ఎంఈవో రఘుపతి,నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతనగర్ పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథి లుగా జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ ఆరుణ,మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, డిఈవో రమేష్ హజరయ్యారు. ఈ ఈ సందర్భం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేసుకోవడం కోసం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిధులను మంజూరు చేసి సుందరీకరణ చేసుకోవడం జరుగుతుందని అన్నారు.కార్పోరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల అభివృద్ధికి విరాళం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో పాఠశాల అభివృద్ధికి మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి మంగళవారం విరాళం అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కుల కోసం పదివేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబిరి కల్పన నరేష్, మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, ప్రధా నోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నాయ కులు ఇస్మాయిల్, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.







### జన్మదినం సందర్భంగా అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద మంగళవారం తొగర్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్ శ్యామల, కూతురు కృతిక పుట్టిన రోజు సందర్భంగా భిక్షాటన చేసే యాచకులకు, అనాథలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మ రాజ్‌కుమార్, వేగోళం శంకర్, కోల విజయ్, చిలుక శ్రీను, మామిడి అజయ్, సాయి, సంతోష్, హరీష్ తదితరులున్నారు.

### ఉద్యోగ నియామక ప్రావిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలుంటే జూన్ 23లోగా తెలపాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఉద్యోగ నియామక ప్రావిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలు ఉంటే జూన్ 23లోగా తెలపాలనిజిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, పెద్దపల్లి జిల్లా పరిధిలో గల మహిళా సాధికారత డిస్ట్రిక్ట్ హబ్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి, ప్రావిజనల్ లిస్ట్ తుది జాబితాను జిల్లా వెబ్ సైట్‌లో, సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరిగిందని, జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 23లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ 114లో గల రజిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

### విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏడుగురు విద్యార్థులను, 100 శాతం ఉత్తీర్ణత సాధనకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిని ఉపాధ్యాయులను సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అలాగే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత స్కూల్ యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, నాయకులు పిట్టల బాబు, ఎడ్ల శ్రీనివాస్, నగేష్, మొగిలి రవి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి, మన బస్తీ కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారాయి





**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి**
**- డిజిటల్ విద్యావిధానం ప్రారంభం**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే మన ఊరు మన బడి కార్యక్రమాన్ని చేపట్టారని, దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలే మారుతున్నాయని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులను కల్పిస్తూ డిజిటల్ విధానంలో విద్యాభోదన నిర్వహిస్తుండడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఏర్పాటుకు ముందు ప్రభుత్వ బడి అంటే పేదవాడి బడి అనే నానుడి ఉండేదని, కానీ నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతూ నాణ్యమైన విద్యను అందిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలకు మహర్ధశ పట్టుకుందన్నారు. మన ఊరు మన బడి మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల సుందరీకరణ, మరమత్తులు, మౌళిక సదుపాయాల కోసం జమ్మికుంట మండలంలో రూ. 3 కోట్ల 70 లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1002 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ఆరు లక్షల మంది విద్యార్థులకు ఆయా గురుకులాల్లో విద్యను అందిస్తుండడం జరిగిందన్నారు. ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ. 1.25 లక్షల ఖర్చు పెట్టి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యతో పాటు వైద్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో కోట్ల రూపాయలు వెచ్చించి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీంతో నియోజకవర్గ స్థాయిలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నూతన యూనిఫాం, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి మారుతి నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రారంభించారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, తహశీల్దార్ బండి రాజేశ్వరి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన టీఎన్‌జీవో నేతలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం పురస్కరిచుకుని మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ రాగా జిల్లా టీఎన్‌జీవో నేతలు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ఉద్యోగుల సమస్యలపై మంత్రికి వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ ప్రకటించడాన్ని హర్షిస్తూ ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షులు ఎలిసాని ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శన్, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, జిల్లా కోశాధికారి రియాజ్‌పాషాలతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణం పనులు

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్‌లో అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణం పనులు సాగుతున్నాయని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 42వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడేపు దశరథం, కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన గుడ్ మార్నింగ్ గోదావరిఖని కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని మేదరబస్తీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఆరు నెలల కాలంగా అస్తవ్యస్తంగా కొనసాగుతున్న రోడ్డు నిర్మాణం పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రోడ్లపై ఎక్కడ పడిత అక్కడ కంకర, చూర, ఇసుక కుప్పలతో రోడ్డు నిర్మాణం పనులు సాగుతున్న సందర్భంలో రోడ్లపై చెత్తా చెదారంతో అపరిశుభ్రత వాతావరణం నెలకొందని, రోడ్డుపై నడిచే పరిస్థితులు లేవని, తీవ్ర అనారోగ్యాలకు గురి కావడమే కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మున్సిపల్ కమీషనర్ స్పందించి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, గాదం విజయానంద్, రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, విజయ్, గణేష్, శ్రీకాంత్, కార్తీక్, మేదరబస్తీ వాసులు పాల్గొన్నారు.

# మంత్రికి అతిథి అధ్యాపకుల వినతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** డీగ్రీ కళాశాలలో పనిచేస్తున్న 1940 అతిధి అధ్యాపకులకు ఆటో రెన్యువల్, కన్సలేటెడ్ పే ఇవ్వాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలేని డీగ్రీ కళాశాల అతిధి అధ్యాపకులు మంగళవారం మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందచేశారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని గోరంటాల గ్రామంలో అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా మంత్రికి అతిధి అధ్యాపకులు వినతిపత్రం అందచేసి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణప్రసాద్, విజయ్, రాజేష్, మహేష్, ఉమారాణి, భాగ్య, శైలజ, లత, శిరీషలు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో ఒక్క రోజైనా స్వయం ఉపాధి కల్పించారా..?

**ర్ట్రాషంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా**
**చేసినట్లు నిరూపిస్తే ఎన్నికల్లో పోటీ చేయను.**
**2022 లో ఒక్కట్రాన్సార్మర్ అయినా 24 గంటల విద్యుత్ సరఫరా చేశారా..?**
**కెసిఆర్ ప్రతి పథకానికి కాంగ్రెస్ పథకాలే ఆధారం**
**ఉమ్మడి ర్ట్రాషంలో అభివృద్ధితోనే జగిత్యాలకు గుర్తింపు వచ్చింది.**
**ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేము**
**డబుల్ బెడ్‌రూం ఇల్లున్న గ్రామంలో ప్రచారం చేసుకుందాం**
**ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ 22న దశాబ్ది దగా పేరుతో ప్రదర్శన**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఒక్కరోజైనా స్వయం ఉపాధి కల్పించారా అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమ ఆకాంక్షలతో తెలంగాణ ఏర్పడింది. మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టారు. రూ.5 లక్షల కోట్ల అప్పులు చేసి, పుట్టబోయే ప్రతిబిడ్డపై రూ.1.25 లక్షల భారం మోపారని అన్నారు. దశాబ్ద కాలంలో టిఆర్ఎస్ పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు దశాబ్ద ఉత్సవాల్లో అధికార దుర్వినియోగం చేసిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా నినాదంతో ఈ నెల 22న ప్రదర్శన చేపడుతున్నామన్నారు. ఏయే రంగంలో ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందో ఆ రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వాస్తవాలు వివరిస్తామన్నారు.

**దళితబంధు ప్రచారంగా మారింది...:** దళితులకు విద్యా, వైద్యతో పాటు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని రాజ్యాంగంలో పేర్కొన్న, దళితులకు కేటాయించిన నిధులు వెచ్చించకుండా క్యారీ ఫార్వర్డ్ చేస్తూ దళితులను మభ్యపెడుతున్నారు. 2022-23లో ఒక్కో నియోజకవర్గంలో 1500 మందికి రూ.10 లక్షలు సాయల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. దళితబంధు కేవలం ప్రచారానికే పరిమితం చేశారు. దళితులకు దక్కాల్సిన హక్కులు కాలరాస్తుందని, బిసి యాక్షన్‌ప్లాన్ నాలుగేళ్లుగా నిలిచిపోయిందని, 90 శాతం ప్రజలను విస్మరించి, 10 శాతం ప్రజలకు లబ్ది చేకూర్చేలా లక్ష ప్రకటించి, బలహీన వర్గాలకు మభ్యపెడుతున్నారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ మా పరిధిలో లేదు అంటున్న కెసిఆర్ రిజర్వేషన్ కల్పిస్తామని ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించింది విద్యార్థులు, నిరుద్యోగులని అందరికీ సమానంగా విద్య అందిస్తామని ఆంగ్ల మాధ్యమంలో ఉచిత నిర్బంధ విద్య నినాదం ఏమైందని అన్నారు. రాష్ట్రంలో 30 వేల టీచర్‌పోస్టులు ఖాళీ ఉన్నాయని, టెట్ నిర్వహించి ఏడాది వస్తుందని, ఒక్క టీచర్ పోస్టు ఐనా భర్తీ చేశారని నిలదీశారు. టిఎస్‌పిఎస్సీ నియామకాలపై విద్యార్థులు విశ్వాసం కోల్పోయారని అన్నారు. సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించక అప్పులు పాలయ్యారు. సిఎం కెసిఆర్ ఎక్కడికి పోయిన గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తారు. జగిత్యాలలో మాత్రం ఎమ్మెల్యేలకు రూ.10 కోట్లు నిధులు ఇచ్చారని అన్నారు. జగిత్యాల పట్టణానికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఎన్ని నిధులు సమకూర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత పాలకులతో జగిత్యాలకు గుర్తింపు వచ్చిందని, ధాన్యం సేకరణ చేపట్టింది కాంగ్రెస్ ఉచిత విద్యుత్ ప్రారంభించిదని అన్నారు. శాతవాహన యూనివర్సిటి, అగ్రి కల్చర్ కాలేజి వెటర్నరీ, ఇంజనీరింగ్, కాలేజి ఏర్పాటు చేయడంతో ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు వచ్చిందన్నారు. ఉచితంగా విద్యుత్ 9 గంటలు ఇచ్చామని ఇప్పుడు 12 గంటలు ఇస్తున్నారని అన్నారు. దశాబ్ది ఉత్సవాల నెపంతో బిఆర్ఎస్ వైఫల్యాలను నిజరూపాన్ని తెలిపేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో 22న ఇందిరాగాంధీ విగ్రహం నుండి ప్రదర్శన చేపడుతామని అన్నారు. ధర్మపురికి తాగునీరు అందించింది కాంగ్రెస్ అని మంత్రి ఈశ్వర్ తెలుసుకోవాలని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన గ్రామంలో మీరు ఓట్లు అడు గుండ్రి అని సవాలు విసిరారు. కెసిఆర్ ప్రతి పథకానికి ఆధారం కాంగ్రెస్ పథకాలే అని స్పష్టం చేశారు. ఇథనాల్ కాలుష్యం వస్తే ముక్కు భూమికి రాస్తానంటూ కొప్పుల ఈశ్వర్ సవాలుపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందిస్తూ ఇప్పటికే ఈశ్వర్‌కు ముక్కు భూమికి రాసినంత పని అయింది. రైస్ మిల్లు ఏర్పాటు చేస్తేనే కిలోమీటర్ వరకు జనం ఉన్న చోట ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దు అని కనీస ఆలోచన లేదు. వరికి ప్రత్యామ్నాయం చెరుకు అని ప్రచారం చేసింది గుర్తు చేశారు. ఇథనాల్ వద్దు చెక్కర ముద్దు కాంగ్రెస్ ప్రచారం చేస్తాం చక్కెర ఫ్యాక్టరీ వద్దు ఇథనాల్ ముద్దు అని మంత్రి ఈశ్వర్ ప్రచారం చేసుకోవాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లెపల్లి దుర్గయ్య, గాజుల రాజేంధర్, వీర బత్తిని శ్రీనివాస్, ఎండి మున్నా, తిమ్మాపూర్ సర్పంచ్ రమ్యలక్ష్మణ్, చందారాధాకిషన్, గర్వందుల నరేష్, మారుగంగారెడ్డి, ఇబ్రహీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, కట్ట శివకుమార్, వేణురావు పాల్గొన్నారు.



# గ్రంధాలయాలు జ్ఞాన సంపదకు నిలయాలు

- తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా గ్రంధాలయం టాప్‌లో ఉంది
- తెలంగాణ సాధించిన తర్వాత విద్యారంగంలో విప్లవాత్మకమైన ప్రగతి సాధించాం
- ప్రభుత్వ పాఠశాలల్లో కోట్లాది రూపాయలతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తుంది
- మన ఊరు మన బడి, మన బస్తి మన బడి కార్యక్రమం ద్వారా 7289 కోట్లతో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి
- విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో బాగా చదవి తల్లిదండ్రులు కన్నా కలలను నిజం చేయాలి
- రాష్ట్రంలోనే గ్రంధాలయంలో ఏసీ ఉన్న లైబ్రరీ కరీంనగర్
- భావితరానికి సంకేతం పంపించేందుకే దశాబ్ది ఉత్సవాలు
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** యువతకు మంచి భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా గ్రంధాలయంలో 75 లక్షలతో నిర్మించిన గ్రంధాలయ భవన తాత్కాలిక షెడ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత విద్యారంగంలో విప్లవాత్మకమైన ప్రగతి సాధించామని మంత్రి తెలిపారు. గ్రంధాలయాలు జ్ఞాన సంపద ఒక నిలయాలని అన్నారు. గ్రంధాలయాల ద్వారా ఎందరో ఉన్నత ఉద్యోగాలు సాధించారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, సౌకర్యాలతో యువత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని మంచి ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. కుల, మతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సీఎం కేసీఆర్ తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను నిర్వహిస్తున్నారన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాకముందు ఇక్కడ భయంకరమైన పరిస్థిఉతుల ఉండేవని, తాగునీటి కోసం ఖాళీ బిందెలతో కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లిన రోజులు ఇంకా గుర్తున్నాయని, కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు ఉండేవని, సమైక్య పాలనలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కేవలం లైబ్రరీలే ప్రధాన వనరులని, ఇప్పుడున్నట్లు గూగుల్ అప్పుడు లేదన్నారు. సమైక్య పాలనలో దేవాలయాల లాంటి లైబ్రెరీలు నిరాదరణకు గురయ్యాయని తెలిపారు. స్వయ పాలనలో గ్రంధాలయాలకు పునర్జీవం పోస్తున్నామని, చదువుకోవాలని అందరకి ఉంటుందని కానీ చదువుకునే స్తోమత కొంతమందికే ఉంటుందని, చదువుకునే స్తోమత లేని వారిని ప్రభుత్వమే చదివిస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంధాలయాన్ని తెలంగాణలోనే గొప్ప గ్రంధాలయంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకొని నేటితరం ఉద్యోగాలు సాధించాలన్నారు. సమైక్య పాలనలో ఈ ప్రాంతపు ఉద్యోగాలను ఆంధ్ర ప్రాంతం వారే దోచుకున్నారని, వారే ఇక్కడి ఉద్యోగాల్లో నియమించబడేవారన్నారు. ఇక్కడి యువతకు ఉపాధి లేక ముంబై దుబాయ్ వలస పోయేవారన్నారు. ఇప్పుడు మన ఉద్యోగాలు మనకే ఉన్నాయని, ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ సంపన్న రాష్ట్రం అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో దూసుకు పోతుందన్నారు. హైదరాబాద్ తర్వాత ఏసీ గ్రంధాలయం ఉంది కరీంనగర్‌లోనే అని తెలిపారు. గ్రంధాలయంలో ప్రిపేర్ అయి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలన్నది సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. అంనతరం జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. గ్రంధాలయాలు జ్ఞానబండాగారాలని, నిరుద్యోగ యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో పోటీ పరీక్షలలో రాణించేందుకు కల్పించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలోని రీడింగ్ రూమ్‌లలో ఏసీలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ గ్రంధాలయం 24/7 గంటలు పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువత పోటీ పరీక్షల్లో రాణించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలకు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. కరీంనగర్ వారధి సొసైటీ ద్వారా గ్రంధాలయానికి పుస్తకాలు, ఫర్నిచర్, ఎయిర్ కండిషనర్ కొనుగోలు చేసి ఇవ్వడంతోపాటు విద్యార్థులకు భోజనం అందించడం జరుగుతుందన్నారు. వారధి సొసైటీ ద్వారా కరీంనగర్ జిల్లా గ్రంధాలయానికి 29 లక్షల 75 వేల 829 విలువ గల 4056 పుస్తకాలు, 12 ఎయిర్ కండిషనర్లు, విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కొరకు రూ.లక్ష అందించడం జరిగిందన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ గ్రంధాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి హరిశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి వేణి మధు, ఎక్స్ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఏ.సరిత, కార్పొరేటర్లు బండారి వేణు, వాల రమణరావు, గందే మాధవి, తోట రాములు, ఎడ్ల అశోక్, బోనాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు

- తెలంగాణ విద్యా రంగంలో విప్లవాత్మకమైన ప్రగతి సాధించాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణతో కలిసి పాల్గొని తాగునీరు, ప్రహారీ గోడ, మరుగుదొడ్లు, విద్యుత్ లైట్లు, గ్రీన్‌బోర్డులు, మేర్, మైనర్ రిపేర్ పనులు, డిజిటల్ తరగతులు, తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఫర్నిఛర్ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతి ప్రజల్వన చేసి పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తూ ప్రైవేట్‌కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు సిఎం కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలల్లో ఉన్నత తరగతుల్లో చదివి విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులువగా అందాలనే ఉద్దేశ్యంతో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నామని, ఢిల్లీ స్థాయిలో విద్యా వ్యవస్థను బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల స్థితిగతులలో కీలక మార్పులు తీసుకు వచ్చి, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద 12 రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నామని, వీటికి అదనంగా విద్యార్థులలో పుస్తకాలు చదివే అలవాటు పెంచే దిశగా రీడింగ్ రూమ్‌లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌళిక వసతులు కల్పిస్తూ సిఎం కెసిఆర్ అభివృద్ధి చేస్తున్నారని, ఆయా పాఠశాలల అవసరాల మేరకు కిచెన్ షెడ్ నిర్మాణం, మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్, ఫర్నిచర్, పెయింటింగ్ మొదలగు సదుపాయాలు కల్పించామని అన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫారంలు, నోట్, టెక్ట్స్ బుక్స్ పంపిణీ చేశారు. ఉత్తమ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, ఎంపిపి బండారి స్రవంతి, ఎంపిటిసి నిర మ్మల, సర్పంచ్ మల్లేశం, ఎంపిడిఓ రాజు, ఎంఇఓ సురేందర్, ఎంపిఓ సుదర్శన్, పంచాయతీ రాజ్ డిఈ శంకరయ్య, ఏఈ పి.మోహన్ రెడ్డి తదితరులున్నారు.




# ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శాతవాహన విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలలో మంగళవారం ఘనంగా విద్యదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వకృత్వ పోటీలు, పాటల పోటీలు, రంగవల్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ జయంతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ బంగారు తెలంగాణలో విద్యారంగం యొక్క పాత్ర ఎనలేనిది అని కొనియాడారు. విద్యార్థులు అందరూ కూడా కష్టపడి చదివి బంగారు తెలంగాణకు బాటలు వేయాలని విశ్వవిద్యాలయంలోని వసతులను చక్కగా వినియోగించుకొని పోటీ పరీక్షలు, ఇతర రంగాలలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగపు అధ్యక్షురాలు నమ్రత, అడిషనల్ కంట్రోలర్ సరసిజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంధు లక్ష సాయంకై 2632 కులం, ఆదాయం పత్రాల జారీ

- పెండింగ్‌లో 858 ధరఖాస్తులు, సర్వర్ డౌన్ ప్రధాన కారణం



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగ మేఘాల మీద బీసి బంధు పేరుతో లక్ష రూపాయల ఆర్థిక సాయం అనే పథకం ప్రకటించిన విషయం విధితమే ఇట్టి బంధు పథకం ధరఖాస్తుకు గడువు అతి తక్కువ సమయం ఉండటంతో అభ్యర్థులు వారం రోజుల నుండి మీసేవ, రెవెన్యూ కార్యాలయం చుట్టు తిరిగి ఎట్టకేలకు కొంత మంది అభ్యర్థులు ఆన్‌లైన్ చేసుకోగలిగారు. మంగళవారం రోజున ధరఖాస్తు సమర్పించుటకు చివరి తేదీ అని తెలియడంతో బారులు తీరారు. ఇప్పటి వరకు చిగురుమామిడి మండలం పరిధి 17 గ్రామాలకు చెందిన బీసీ అభ్యర్థులు కులం ఆదాయం సర్టిఫికెట్ల కొరకు 3490 మంది తమ ధరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయానికి ధరఖాస్తు చేసుకోగా ఇందులో 2632 సర్టిఫికేట్లు అప్రూవ్ కాగా మరో 858 ధరఖాస్తులు ఇంకా సర్వర్ డౌన్ వలన పెండింగ్‌లో ఉన్నట్లు తహశీల్దార్ జింక జయంత్ తెలిపారు. సర్టిఫికేట్లు ఇంకా చేతికి రాని కారణంగా ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పించాలని, గడువు తేదీ పొడిగించాలని కోరుతున్నారు.

## సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం

# ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

- బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై మంగళవారం సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు 2017వ సంవత్సరంలో నిర్వహించి, 2019 వరకు కాలపరిమితి ముగిసిన రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో ఎన్నికలు నిర్వహించకుండా అనేక ఆంక్షలు, ఆక్షేపణలు నిర్వహిస్తూ అనేక సమస్యలు అపరిష్కృతంగా మారాయని అన్నారు. తక్షణమే సింగరేణిలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెబిసిసిఐ 11వ వేజ్‌బోర్డు అలవెన్సులు బొగ్గు పరిశ్రమల చరిత్రలో చారిత్రాత్మకమైన ఒప్పందమని అన్నారు. ఎంజిబి 19శాతం, స్పెషల్ అలవెన్స్ 5శాతం గత వేజ్‌బోర్డుల కంటే అత్యధికంగా కార్మికులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా ఒప్పందం చేశామని, మిగతా జాతీయ కార్మికసంఘాల నాయకులను కలుపుకొని బిఎంఎస్ పెద్ద పాత్ర పోషించిందని అన్నారు. త్వరలోనే జూన్ మాసం నుంచి కొత్త జీత భత్యాలు మూడవ తేదీ జులై నాడు తీసుకునే విధంగా బిఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, నాయకులు టి.పవన్ కుమార్, మండ రమాకాంత్, పులి రాజారెడ్డి, వేణుగోపాల్ రావు, వై.సారంగపాణి, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, మాదాసు రవీందర్, కుమారస్వామి, స్వామి, వెంకటస్వామి, లక్ష్మయ్య, శ్రీనివాస్, గట్టయ్య, భాస్కర్ తదితరులున్నారు.



# రాష్ట్రంలో, రామగుండంలో ఎగిరేది కాంగ్రెస్ జెండాయే

**- గోదావరి కరకట్ట నిర్మాణం జరగకపోవడంతో ఎమ్మెల్యే అసమర్ధతకు నిదర్శనం**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో, రామగుండంలో ఈసారి ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ధీమా వ్యక్తం చేశారు. 3వ డివిజన్ అధ్యక్షుడు కంక రాజు, ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ జంగాలపల్లి, న్యూపోరట్‌పల్లి క్యాంపుల్లో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై, డివిజన్‌లోని ప్రతీ ఒక్కరిని పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకైనా సిద్ధమని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యులు బతకలేని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద, మధ్య తరగతి ప్రజల జీవన విధానాలను మెరుగు పరచడానికి అవసరమగు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ యాత్ర కొనసాగించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత పాలన వలే రామగుండంలో అసమర్థత పాలన కొనసాగుతుందని, గడిచిన వర్షాకాలంలో గోదావరి బ్యాక్ వాటర్ వల్ల ఈ డివిజన్ పనూర్తిగా మునిగిపోగా, ఎంతో ఆస్తి నష్టం జరిగిందని, ఇక్కడున్న ఎమ్మెల్యే సకాలంలో స్పందించకపోను, సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు ఫొటో షూట్‌లకు పరిమితయ్యాడని, నిజంగా వారికి ఇక్కడున్న ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనే ఉంటే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వారికి ఇప్పించే వారు కానీ, వారి సమర్థత వల్ల ఇప్పటి వరకు గోదావరి ఒడ్డున కరకట్ట కట్టించడంలో విఫలమయ్యారని అన్నారు. రామగుండం నియోజక వర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి తాను ఎంత వరకైనా వెళుతానని, ఈ సారి తనను ఆదరించి, ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయ, ఆసిఫ్ పాషా, మల్లేష , మురళీ, ప్రకాష్, ముచ్చకుర్తి రమేష్, మొహమ్మద్ నస్రీన్ బేగం, రషీద్, కౌటం సతీష్, విజయ్, గౌస్ బాబా, పప్పి, తాజ్ తదితరులున్నారు.

## పండుగల విద్య దినోత్సవ వేడుకలు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలు ఎలిగేడు,ధూళికట్ట,సుల్తాన్‌పూర్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పండుగల విద్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి విద్యా ప్రాముఖ్యతపై ప్లే కారులను ప్రదర్శించి జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులకు బుక్కులను అందించారు. అనంతరం పదోతరగతలిలో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలిగేడు పాఠశాలలో డిజిటల్ క్లాసులను ఎంపీపీ స్రవంతి,సర్పంచి బూర్ల సింధుజ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కవిత,ప్రధానోపాధ్యాయులు జీవన్‌రెడ్డి,సుదర్శన్,ఎస్ఎంసి చైర్మన్ ప్రధాన ఉపాధ్యాయుడు జ్ఞానేశ్వర్,ఆర్ఐ శైలజ లతో పాటు అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని బీసీ కులాలకు రుణాలు ఇవ్వాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

మంగళవారం రోజున శ్రీ కొప్పులీశ్వర్ సంక్షేమశాఖ మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వాల్మీకి బోయలను బీసీ రుణాల్లో చేర్చాలని,బీసీలో ఉన్నటువంటి అన్ని కులాలను చేర్చి బడుగు బలమైన వర్గాల కులాలకు న్యాయం చేయాలని కోరినాము అలాగే ఈ రుణాలలో నెట్ సెంటర్లో సైట్ సిగ్నల్స్ లేక చాలామంది అప్లై చేయలేకపోతున్నారు. క్యూ కట్టవలసిన పరిస్థితి వస్తుంది కావున ఇట్టి డేటును ఈ రోజుతో ముగించకుండా డేటును పెంచాలని సంక్షేమశాఖ మంత్రిలకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుడుగుల మహేందర్,టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కప్పల ప్రవీణ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇరువురాల రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మరమ్మతుల బిల్లులు అడిగినందుకు దాడి



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన దూండ్ర రాజయ్య అదే గ్రామపంచాయతీకి సంబంధించిన విద్యుత్తు మోటర్లు,విద్యుత్ మరమ్మతులు చేసిన బిల్లులు అడిగినందుకు ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి నయిమ్ ఆగ్రహించి రాజయ్య పై దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. దాడికి నిరసనగా మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామస్థులు,దూండ్ర రాజయ్య నిరసన వ్యక్తి చేశారు. కార్యదర్శి నీ సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని,రాజయ్యకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. కార్యదర్శి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దూండ్ర రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా దూండ్ర రాజయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన విద్యుత్ మోటర్లు,విద్యుత్తుకు సంబంధించిన చేసిన రూ.18 వేల బిల్లులు రావలసి ఉన్నాయని,బిల్లులు కోసం పలుమార్లు గ్రామపంచాయతీకి వెళ్తే కార్యదర్శి అడిగిన స్పందించలేదని మంగళవారం మళ్లీ వెళ్లి అడుగుతే నాపై దాడి చేశాడని బాధితుడు తెలిపారు. కార్యదర్శిపై ఎంపీడీవోకు,స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రాజయ్య తెలిపారు. రాజయ్యకు న్యాయం జరిగిన యెడల ఆందోళనలు చేస్తామని తారుపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన ర్యాలీ



**రామగిరి, ప్రభాతవార్త.**

మంథని జెఎన్‌టియుహెచ్ యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు మంగళవారం విద్యా ప్రాధాన్యత, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రోగ్రాం అధికారి ఆర్.దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలలో పౌష్టికాహారంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రామగిరి ఎంపిడిఓ రమేష్ మాట్లాడారు. వాలంటీర్లు పౌష్టికాహారంతోపాటు క్రమశిక్షణ, ఉన్నత విద్యావకాశాలు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై చిన్నారులకు అవగాహన కల్పించాలని అన్నారు. అవగాహన ర్యాలీని ఎంపిడిఓ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు. గడపగడపకు తిరుగుతూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి,న ఎంపిఓ భాస్కర్, సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, కో ఆర్డినేటర్ శ్రీధర్, పిడి పింగిలి కృష్ణా రెడ్డి, వాలంటీర్లు ఉన్నారు.

## ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ భవన్‌లో విజయమ్మ ఫౌండేషన్ వారి స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కేంద్రంను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శారద మంగళవారం కార్యక్రమంలో విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, సిద్దార్థ్, ఆర్‌పిలు స్వప్న, ధనలక్ష్మి, ఫర్జానా, ట్రైనర్స్ సరిత, మంగత మహిళలున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన దాసరి ఉష



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన బైరగోని రాజయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబమని తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న భోజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష మంగళవారం మృతిని కుటుంబాన్ని పరామర్శించి 3 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంపల్లి బాబు,అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్,మండల ఉపాధ్యక్షుడు బాసంపల్లి నగేష్,బివిఎఫ్ అసెంబ్లీ కన్వీనర్ ఇరుగురాల సాగర్,బాసంపల్లి లచ్చయ్య,చిరంజీవి శ్రీనివాస్,అనిల్,రమేష్,కిరణ్‌లు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి అందించమే బిఎస్పి లక్ష్యం



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త**

మన ఊరు - మన ఉష కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉష మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకొని చేనేత కార్మికుల ఆశీస్సులు తీసుకొని ప్రతి ఇంటింటికి గజరాజును తీసుకెళ్తున్న తరుణంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు అభిమానంతో ఆశీర్వదిస్తున్నారని,రాబోయే బహుజన రాజ్యంలో ఉచితంగా నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి కల్పిస్తామని భరోసా ఇస్తూ,మహిళలకు ఉపాధి అశకాశాలు కల్పించే విధంగా గ్రామ గ్రామాన చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని,వృద్ధాప్య పెన్షన్,వితంతువులు,వికలాంగులకు ఇప్పటివరకు కూడా ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్ అందించడంలో విఫలమైందని,బహుజన రాజ్యంలో ఒకే కుటుంబంలో ఇద్దరు వృద్ధులు ఉంటే కుటుంబానికి 5 వేల రూపాయల చొప్పున నెలకి ఇస్తామని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్,నియోజకవర్గ కోశాధికారి ఎండి రియాజ్,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్,మండల కార్యదర్శి కిరణ్,కునారం సెక్టార్ అధ్యక్షులు అశోక్, కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరికుంట శారధ,ఎండి అజీమ్,ఎండి షాదిక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన

### - మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

**మంథని - ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నారని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలలో నిర్వహించిన విద్యాదినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించటంతో చిన్నతనం నుండే వారికి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ స్థాయిలో విద్యాభోధన చేస్తున్నాయని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాభోధన చేస్తున్నాయని ఆమె అన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడంతో పాటు రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాధించిన పెండ్యాల శ్రీనిధి, ద్వితీయ బహుమతి సాధించిన నవ్యకు బహుమతులు అందించారు. పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తండ్రి మురళి జ్ఞాపకార్థం పదవ తనరగతలో ప్రథమ, ద్వితీయ స్థానం ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండా శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ గర్రెపల్లి స్వరూప, సభ్యులు పెండ్యాల రాంకుమార్, ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసిల్లో అన్ని కులాల వారికి లక్షరూపాయల ఆర్థిక సహాయం అందించాలి

### - ఆర్డీవోకు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని - ప్రభాతవార్త**

బిసికులాల్లో కొన్నింటికి మాత్రమే ప్రభుత్వం లక్షరూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని దీనిలో చాలామందికి అన్యాయం జరుగుతుందని బిసిల్లో అన్ని కులాలకు లక్షరూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నాయకులు మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి కులాలకు లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ధరఖాస్తు చేసుకోవటానికి తక్కువ సమయం ఇవ్వటంతో మీసేవ ద్వార కుల , ఆదాయం సర్టిఫికేట్లు సకాలంలో అభ్యర్థులకు అందలేదని వారు పేర్కొన్నారు. తక్కువ సమయంతో పాటు సర్టిఫికేట్లు సకాలంలో అందక చాలామంది దరఖాస్తులు చేసుకోలేకపోయారని అందుచేత ప్రభుత్వం మరికొంత సమయం ధరఖాస్తు చేసుకునే వారికోసం ఇవ్వాలని అదేవిదంగా బిసిల్లో అన్ని కులాల వారికి అర్హత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు అయిలి శ్రీనివాస్, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, రాంరాజశేఖర్, ఒడ్నాల శ్రీనివాస్, మాచిడి రవితేజగౌడ్, ఊదరి శంకర్, నాగుల రాజయ్య, ఆజీంఖాన్, మంథని శ్రీనివాస్, అక్కపాక సదయ్య, పొనగంటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# యువత ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో ఉత్సాహంగా పాల్గొనాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి నియోజక వర్గంలోని యువత జులై 2న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఇటీవల జరిగిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో భాగంగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌పై మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ క్విజ్ పోటీ యువతో మేదోశక్తిని పెంచడానికి దోహద పడుతుందని, ఈకాంపిటీషన్‌లో యువతీ యువకులు 16 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గెలుపొందిన వారికి తగిన బహుమతులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కాంపిటీషన్‌లో యువత పాల్గొనేలా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు గోపగాని సారయ్య గౌడ్, కడర్ల శ్రీనివాస్, మినుపాల ప్రకాష్ రావు, భూతగడ్డ సంపత్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సయ్యిద్ మస్రత్, సాయిరి మహేందర్, ఆరె సంతోష్, తూముల సుభాష్, తాడూరి శ్రీమాన్, బొంకూరి అవినాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, కొమ్మ శ్రీనివాస్, ఎండి.సర్వర్ పాషాతోపాటు తదితరులున్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ మంగళవారం పరిశీలించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోని స్థానిక 11, 14వ వార్డుల్లోని శాస్త్రి నగర్, పూసాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెత్తను ఎప్పటికప్పుడు వార్డులలో నుంచి తొలగించి, డంపింగ్ యార్డ్‌కు తరలించాలని, ప్లాస్టిక్, సింగల్ యూజ్ కవర్లను వేరు చేసి ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లకు తరలించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, వార్డు కౌన్సెలర్లు గుర్రాల శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ వినోద్, శానిటేషన్ సిబ్బంది ఆనంద్ తదితరులున్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి మైక్ సెట్ వితరణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి మండలం ముత్తారం-ధర్మాబాద్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మైక్ సెట్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సదయ్య గౌడ్ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం జరిగిన ఎల్లమ్మ తల్లి పట్నాలకు వచ్చిన సందర్భంగా మైక్ సెట్‌ను ఇస్తానని మాట ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం మైక్ సెట్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు మైక్ సెట్‌ను అందజేసిన ఏగోలపు సదయ్య గౌడ్‌కు గుడి కమిటీ వారు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తీగల లక్ష్మిరాజాం గౌడ్, బాలసాని జంపయ్య గౌడ్, తీగల శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ మనోజ్ గౌడ్, సుమన్ గౌడ్, రఘుగౌడ్, నాగపూరి సతీష్ గౌడ్, బాలసాని సుధీర్ గౌడ్, పులి శ్రీనాథ్ గౌడ్, బిజెపి నాయకులు గాడిచర్ల రాజు, బాలసాని ప్రశాంత్ గౌడ్, సత్తు రాజు, పిట్టల వెంకటేష్, వీరబోయిన క్రిష్ణ, రమేష్, అజయ్, రాయణవేన అంజి, ముస్కు రమేష్, ఎద్దు అజయ్ తదితరులున్నారు.




# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డిని సన్మానించిన క్రాంతి

**మంథని - ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డిని మంగళవారం బిజెపి నాయకుడు ముత్తారం మండలం ఇంఛార్జ్ పోతరవేన క్రాంతికుమార్ సన్మానించారు. స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాటంతో చందుపట్ల సునీల్‌రెడ్డి పోషించిన పాత్ర చాలా కీలకమని అదేవిదంగా సునీల్‌రెడ్డి నాయకత్వంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో బిజెపి జెండాను ఎగురవేయటానికి ప్రజలు, బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, వీరబోయిన రాజేందర్, బూడిద తిరుపతి, ఎడ్ల సాగర్, తాండూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో విద్యాదినోత్సవ వేడుకలు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం మండలంలోని




నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాదినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముల్లకల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాలలోజాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో బడిబాట ర్యాలీని నిర్వహించారు. పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించటంతో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్, కార్యదర్శి అనిత, వార్డు సభ్యులు శైలజ, తార, జైపాల్, ఎస్‌ఎంసి చైర్మన్ నరేశ్, అంగన్‌వాడీ వర్కర్ ఎల్లమ్మతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంథని దేవాలయాలను దర్శించిన శృంగేరీ శివగంగా పీఠాదీశ్వరులు

**మంథని - ప్రభాతవార్త**



దక్షిణాన్మయ శృంగేరి శివగంగ శారదా పీఠాధీపతులు శ్రీశ్రీశ్రీ పురుషోత్తమ భారతి స్వామి మంగళవారం మంథని పట్టణంలోని పలు దేవాలయాలను సందర్శించారు. ఉదయం స్థానిక గోదావరితీరంలో స్నానమాచరించిన అనంతరం శ్రీగౌతమేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీసురాభాండేశ్వర స్వామిని, శ్రీమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి కాళేశ్వరం మీదుగా మంథని కి చేరుకున్న స్వామివారికి భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పురవీధుల గుండా విజయయాత్రను నిర్వహించారు. రాత్రి పట్టణంలోని శ్రీశీలేశ్వర సిద్దేశ్వర దేవాలయం చేరుకున్న అనంతరం పీఠాదిపతి శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, మంథని పట్టణ ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని

# పాఠశాలల్లో విద్యా దినోత్సవం



**పాలకుర్తి, ప్రభాతవార్త.**
తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అన్ని గ్రామాల్లో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తుందని అన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారంల తోపాటు కొత్తగా రాగిజావాను ప్రవేశ పెట్టి విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తరగతి గదులకు, ఇతర నిర్మాణాలకు ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలను నిర్వహించారు. మారేడు పల్లి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫారంలను అందించారు. అలాగే జిడినగర్‌లో సర్పంచ్ సూరం సమ్మయ్య మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన తరగతి గదులను ప్రారంభించారు. బసంతనగర్ లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మంగ ప్రభుత్వ పాఠశాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు.

# కూరగాయల మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక అవస్థలు




**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్‌ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, హమాలీ కార్మిక సంఘం నాయకులు ఎం.ఎ.గౌస్‌లతో కలిసి సందర్శించారు. అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే వారికి పార్కింగ్ స్థలం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించడంలో కార్పొరేషన్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మార్కెట్‌లో మంచినీటి సౌకర్యం కల్పించాలని, పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మార్కాపురి సూర్య, బూడిద మల్లేష్, గాలిపల్లి సతీష్, రవి తదితరులున్నారు.

# మదర్ ఇండియా ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారంకు ఎంపిక

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖనికి చెందిన వాసవ్య విద్యాలయం డైరెక్టర్ బండి విక్రమ్ వర్మ ఈ ఏడాది విద్యా ప్రతిభా పురస్కారంకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తున్న మదర్ ఇండియా వరల్డ్ రికార్డ్స్ ప్రోత్సాహక సంస్థ వివిధ రంగాలలోని సేవకులను ప్రోత్సహిస్తూ, వారి సేవలను గుర్తిస్తూ ప్రతీ ఏడాది మాదిరిగానే అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం తెలిపింది. గోదావరిఖనికి చెందిన సేవకులు దరఖాస్తు చేసుకోగా విద్యా రంగంలో గోదావరిఖనికి చెందిన వాసవ్య విద్యాలయం 40 సంవత్సరాల నుంచి విద్యా రంగంలో సేవలు అందిస్తూ, ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన డైరెక్టర్ బండి విక్రమ్ వర్మకు ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారం మదర్ ఇండియా వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ కమిటీ ఎంపిక చేసింది.



# విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం



**- విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నర్సంపేట విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా రూ. 2301 కోట్లతో నియోజకవర్గంలోని మన ఊరు మన బడి/ మన బస్తి- మనబడి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కోసం నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ఓ తపస్సు, విద్య అనేది తొలి ఉషస్సు... ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామని, సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోధన జరుగుతుందని డిజిటల్ క్లాస్‌రూమ్స్, నూతన ఫర్నిచర్లతో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ కళ. నూతన తరగతి గదులు, వంటశాలలు, టాయిలెట్ల నిర్మాణం. ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, రాగిజావా, పౌష్టికమైన ఆహారం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వ. ఉన్నతమైన విద్య అందరికి ఉచితంగా అందాలనే లక్ష్యంతో మన ఊరు- మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌కు మహర్దశ పట్టనుందని, ఉమ్మడి జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్, ఎంపిపిలు, జడ్పిటసిలు, డీఈవో, ప్రిన్సిపాల్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**
తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరిపల్లి యందు ఈ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజన్‌తేజ ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ప్రవీణ్‌కుమార్ హాజరై వీరు విద్యార్థులకు, పుస్తకాలు యూనిఫామ్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్ గీతభాస్కర్, ఎంపిటిసి సరిత, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటమల్లు, గ్రామస్తులు, సుధీర్‌రెడ్డి, కొమ్మాలు, ఎస్ఎంసీ మెంబర్ భాస్కర్, రాజులు, పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విద్యాదినోత్సవ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్థానిక జడ్పిటిసి జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండలంలోని రేలకుంట ఎంపిపిఎస్ పాఠశాలలోని ఇటీవల మంజూరి అయిన మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే పెద్ది ప్రారంభించగా మండలకేంద్రం లోని ఎంపిపిఎస్ పాఠశాల భవనాన్ని పెద్ది స్వప్న ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్ర మంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, సర్పంచ్‌లు నానబోయిన రాజారాం, సిద్దూరి రత్నాకర్‌రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, ఎంపిటిసిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు 3పాల్గొన్నారు.

# కార్పోరేట్ స్థాయిలో విద్యానందించడమే ముఖ్యమంత్రి ధ్యేయం



**గంగాధర ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం సాధించాక బడుగు బలహీన వర్గాలకు కార్పోరేట్ విద్యను అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంగాధర మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ మన ఊరు మన బడి బాగంగా విద్యార్థులకు సౌకర్యవంతమైన తరగతులు సానిటేషన్ వంటి సౌకర్యాలతో కార్పోరేట్ స్థాయిలోనిర్మాణం చేసినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కంకణ భద్రయ్య ఉన్నారని అన్నారు. గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. మంచి బోజనం వస్తే కాడినటువంటి హాస్టల్లో ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నమని అన్నారు. విద్యతో దేశ భవిష్యత్తు ఆదారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పీటీసీ పుల్కం అనురాద నర్సయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లోకిని ఎల్లయ్య, సింగిల్ విండో ఛైర్మెన్ బాలాగౌడ్, తిరుమల్‌రావు, స్థానిక సర్పంచ్ మడ్డపల్లి గంగాధర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంఇఒలు, ఎంపిడీఒలు, ఎంపిఒ, ఏఇలు గ్రామ పంచాయితి పాలక వర్గం అద్యాపక బృందం పాల్గోన్నారు.

# విద్యార్థులకు రాగి జావా పంపిణీ



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
విద్యా దినోత్సవం సందర్భంగా ఎండాకాలం దృష్ట్యా విద్యార్థులకు ప్రభుత్వం తరుపున 11వ డివిజన్ సంజయ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ రూమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అన్నపూర్ణ, టీచర్ జ్యోతి శ్రీ, విద్యా కమిటీ సభ్యులు మిట్టపల్లి సంధ్య, ఈర్ల వెంకటస్వామి, ఆయా కండె రాజేశ్వరీలు తదితరులున్నారు.

# బస్సు యాత్రను జయప్రదం చేయండి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



తెలంగాణ రాష్ట్రంలో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని వేదిక పెద్దపల్లి జిల్లా కన్వీనర్ వేల్పుల కుమారస్వామి తెలిపారు. జూన్ 22న సాయంత్రం గోదావరిఖనిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బస్సు యాత్రను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు సాగర్, కృష్ణకుమార్, సురేష్, ఫైముదా, పీర్ మహమ్మద్, శివ కుమార్, లక్ష్మణ్ తదితరులున్నారు.

# గ్రంథాలయాలు బంగారు భవితకు సోపానాలు

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**రామడుగు ప్రభాతవార్త:**

ఉద్యోగ అవకాశాల కోసం నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతున్న నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు సోపానాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో 30 లక్షలతో నిర్మించిన గ్రంథాలయాన్ని వెలిచాలలో 1,80,000 లతో ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్‌ను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ లతోకలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ప్రపంచాన్ని జయించే శక్తి విద్యకు మాత్రమే ఉందని దేశంలో దొంగలు దోచుకోలేని సొత్తు ఏదైనా ఉంది అంటే అది విద్యేనని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో విద్యకు ఎంతగానో ప్రాముఖ్యత ఇస్తున్నారని ఇందులో



భాగంగా గ్రూప్స్ కు సన్నద్ధం అవుతున్న యువతకు ప్రస్తుతం గ్రంథాలయాల్లో అందుబాటులో లేని పుస్తకాలను సైతం తెప్పించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థుల కోసం దేశంలో అత్యధిక గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాకుండా కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అమలవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాల కోసం మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అనేక వసతులను కల్పించమన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు డోనేషన్ల కోసం అప్పులు చేస్తున్నారని అలాంటి వారికి ఎలాంటి సమస్య రాకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై విద్య కోసం ఏటా 1,25,000 ఖర్చు చేస్తుందని వివరించారు. టి సాట్ చానళ్లతో విద్యార్థులకు ఈ లెర్నింగ్ ద్వారా పాఠాలు చెబుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కొరకు నిపుణులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం వెలిచాల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసి రాగిజావా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పురెళ్ల గోపాల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌మామిడి తిరుపతి, వెలిచాల సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు, సింగిల్ విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వరరావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, ఎంపిడిఒ బాస్కరరావు, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, గ్రంథాలయ అధికారి మహేష్, వివిధ శాఖల అధికారులు ఏడి ప్రియదర్శిని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా విద్యా దినోత్సవం వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన నాడు నేడు బస్తీ బడి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... కార్పొరేట్ స్కూళ్ళకు దీటుగా తెలంగాణ సిఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది పిల్లలకు చక్కటి భోదన అందిస్తున్నారని అన్నారు. అనంతరం ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం, ఆధునిక టెక్నాలజీతో విద్యాభోదన కార్పొరేట్ స్థాయి స్కూల్ లో ఉన్నటువంటి సదుపాయాల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. విద్యార్థులకు ఉదయం రాగి జావా, మధ్యాహ్నం భోజనం తో పాటు ఉచితంగా పుస్తకాలు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాభోదన అందిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధిస్తున్న పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్, మేడిపల్లి రవీందర్, దేశిని రాధ సదానందం, బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్లు, పాఠశాల సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



**మల్యాల, ప్రభాత వార్త:**

తెలంగాణ దశాబ్ధి ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్స వాన్ని పురస్కరించుకుని మంగళ ావారం మల్యాల మండలంలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలికల జడ్పి హైస్కూల్ పాఠశాల విద్య కమిటి చైర్మన్ మల్యాల ఈశ్వర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు జ్యోతి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల దినోత్సవంలో తరగతి గదుల ప్రారంభం



**మల్యాల, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మల్యాల మండలం రామన్నపేట జెడ్పి హైస్కూల్‌లో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా నిర్మించిన తరగతి గదులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దొంగలు దోచుకోలేని సొత్తు కేవలం విద్య మాత్రమేనని, ప్రపంచాన్ని జయించే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహం కూడా ఆయన ఆవిష్కరించారు. అంతకుముందు బలవంతపూర్, మానాల గ్రామాలలో మిని గ్రంథాలయాల పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంపిడివో వెంకటేశం, విద్యాధికారి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపి జన్మదిన వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**

రామడుగు మండల పరిషత్ అద్యక్షురాలు కలిగేటి కవిత లక్ష్మణ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగిల్ విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ప్రజా ప్రతినిధులు శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కరకుంట సింగిల్ విండో చైర్మెన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే కేటాయించాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్**

**- జమ్మికుంట మండల తహశీల్ధార్ కార్యాలయం ఎదుట ధర్నా**




**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండల పరిధీలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించి, ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికి తక్షణమే కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాలు పోరాట వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట మండల తహశీల్ధార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం పెద్ద ఎత్తున ఇండ్ల స్థలాల వ్యక్తిగత దరఖాస్తులు తహశీల్ధార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉండటానికి ఇండ్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 15 లక్షల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నా హామిని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి వాళ్ళకి గృహ లక్ష్మి కింద 3 లక్షలు కాకుండా 5 లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించాలని పేర్కొన్నారు. ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ సాధనకై గుడిసెలు వేసుకుని, భూమి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇప్పుడు స్థానిక మండల తహశీల్ధార్ కార్యాలయంలో ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున వ్యక్తిగత దరఖాస్తుల పెట్టిన్నామని, పేదలు నివాస ప్రాంతాలలో విశ్రుత ప్రచారం నిర్వహించి జూలై 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం రాకపోతే ప్రభుత్వ స్థలాల్లో భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు, గేర రాజకుమారి, బండ సురేష్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, బిజిగిరి శ్రీకాంత్, కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భాలో ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవం

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలంలోని కస్తూర్భా పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మంగళవారం విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలను విద్యార్థులకు తెలంగాణ ఆవిర్భావం అనంతరం సాధించిన ప్రగతి విద్యా అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అంతకుముందు జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా రంగానికి పెద్దపీట వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నట్లు నాఫ్స్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం పురస్కరించుకుని గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో గివ్ పౌండేషన్ ఆధ్వర్యంలో 35 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని లింగన్నపేట, గజసింగవరం పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను ఆయన ప్రారంభించారు. ఆదర్శ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందచేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిర్వహించిన ఆయా



కార్యక్రమాలలో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్ లక్ష్మి, బాల్యానాయక్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ అబ్దుల్ రహీం, ప్రిన్సిపాల్ బొంది రమేష్, ఉపాధ్యాయులు సుమలత, నరసింహారాజు, ప్రభావతి, పావని, సంగీత, చంటిబాబు, మహాలక్ష్మిలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యా దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలలో నిర్వహించిన వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటి ఛైర్మన్లు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య దినోత్సవంలో.. ఘోర విషాదం..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ తీస్తుండగా లైన్‌లో నుండి కిరాణం దుకాణంలోకి పరిగెత్తి బిస్కెట్ ప్యాకెట్ కొని తెచ్చుకుంటుండగా, వీధి కుక్కలు వెంటపడడంతో దిక్కులు చూడకుండా పరుగెత్తుకుంటూ వచ్చిన ఇనుగాల ధనుష్ (10) ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే మర్రిపల్లిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదోవ తరగతి వరకు చదివిన ఇనుగాల ధనుష్ ఆ సమీపాన ఉన్న ప్రభుత్వ హైస్కూల్‌లో ఆరోవ తరగతి ప్రవేశం కోసం వెళ్లగా గ్రామంలో ర్యాలీ అనంతరం జాయిన్ చేసుకుంటామని ముందుగా అందరు విద్యార్థులతో లైన్‌లో రావాలంటూ ఉపాధ్యాయులు అనడంతో సంబరంగా ధనుష్ తోటి విద్యార్థులతో విద్య దినోత్సవ ర్యాలీలో పాల్గొన్నాడు. ఇంతలో ఈ దుర్ఘటన జరగడంతో ధనుష్ తల్లిదండ్రులు స్వప్న-జయపాల్‌లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటికే హుటాహుటిన కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికి లాభం లేకుండపోయింది. పాఠశాల నిర్వాహకులు, అధికారులు బాధ్యతయుతంగా చర్యలు తీసుకోకపోవడంతోనే లైన్‌లో ఉండి ర్యాలీలో వెళ్తున్న విద్యార్థి ధనుష్ బిస్కెట్ ప్యాకెట్ కోసం ఎలా బయటకు వెళ్తాడని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు..? పాఠశాల నిర్వాహకుల తీరుపై మండలంలో సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది.

## ప్రగతి పథంలో విద్యారంగం: ఎమ్మెల్యే సునీత

*ఆలేరు, జూన్ 20, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యాక సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆరెస ప్రభుత్వ పాలనలో విద్యా రంగం ప్రగతి పథంలో పయనిస్తోందని, ప్రభుత్వ పాఠశాలలు సమూల మార్పులకు నోచుకున్నాయని ఎమ్మెల్యే గొంగిడి సునీత చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలేరు మండల శారాజీపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో జరిగిన విద్యాదినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాలలో పూరిత స్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో దేవాలయాలుగా కన్పిస్తున్నాయన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను సత్వరం పూర్తి చేయించేలా ఎస్ఎంసీలు, సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. మండలంలోని కొలనుపాక టంగుటూరు పాఠశాలల్లోనూ పండుగ వాతావరణంలో విద్యా దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి కొలనుపాకలో విద్యార్థులు బోనాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి ఐండ పద్మ, డీఆర్డీఓ నాగిరెడ్డి, పీఆరేఈ హేమంత్‌కుమార్, ఎంఈఓ కృష్ణ, హెచ్ఎంలు జ్యోతిరాజ్, ఎ. లక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ ఆర్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఘనస్వాగతం పలికిన కేతేపల్లి నాయకులు

*కేతేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:*

సిఎల్పీనాయకుడు భట్టి విక్రమార్క ప్రజా సమస్యల సమీద చేస్తున్న పాదయాత్ర కేతేపల్లి మండలం కేతేపల్లి గ్రామానికి చేరుకున్నది. ఈ కార్యక్రమం భాగంగా భట్టి విక్రమార్క అక్కడి ప్రజల కష్టన ష్టాలను అడిగి తెలుసుకున్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా భట్టి విక్రమార్కతోపాటు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొన్నారు. వచ్చే ప్రభుత్వం మనదే అప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట పరిహారాలు, రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమోదిస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కేతేపల్లి మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో పాదయాత్రలో ఎమ్మెల్యే పొందెం వీరయ్య, భద్రాచల ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కేతేపల్లి మండల ఎంపిపి శేఖర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ బొల్లా వెంకటరెడ్డి, నకిరేకల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, టిపిసిసి ముస్లిం సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి



ఎండి యూసుఫ్ జానీ, కంపసాటి శ్రీను, జటంగి వెంకట్, నర్సింహ్మ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జానారెడ్డి జన్మదిన వేడుకలు

*త్రిపురారం, 20జూన్, ప్రభాతవార్త:*

మాజీహోంమంత్రి, సిఎల్పీ మాజీ నేత, ఏఐసిసి సభ్యులు కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జెడ్పీటిసి దనావత్ భారతితో కలిసి బ్లాక్ కాంగ్రెస్ నాయకుల ధనావత్ బాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ సమకాలీన రాజకీయాలలో ఆదర్శవంతమైన రాజకీయవేత్తగా నేటితరం యువత, యువ నాయకత్వం, నాయకులు మచ్చలేని ఆయన రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గట్టు యాదగిరి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, అమరేందర్‌రెడ్డి, ధనావత్ పద్మ, అనుముల వెంకటరెడ్డి, పిబి శ్రీనివాస్, పోలగాని సైదులు గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె హుస్సేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిబి రవి, యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్, చిలుముల శ్రీను, కూరపాటి సైదులు, కృష్ణ, గుండెబోయిన వేణు, రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ పేరుతో పేదలను మోసం చేస్తున్న బీర్ల ఐలయ్య: ఛైర్మన్

*ఆలేరు, జూన్ 20, ప్రభాతవార్త:*

ప్రజాసేవ పేరుతో నిరుపేదలను అంబులెన్స్‌ల పేరుతో బీర్ల ఐలయ్య మోసం చేస్తున్నారని ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక ఛైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐలయ్య అనే వ్యక్తి కార్పొరేట్ హాస్పిటల్‌కు కొమ్ముకాస్తూ బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారిని సంప్రదించిన రోగులను ప్రైవేట్ హాస్పిటల్ పంపించి హాస్పిటల్ నుండి 20శాతం కమిషన్ తీసుకొని ఆలేరు నియోజవకర్గ ప్రజలను మోసం చేస్తున్నారని, సోషల్ మీడియాలో వాయిస్ రికార్డింగ్ ద్వారా బీర్ల ఐలయ్య ప్రభుత్వ ఆసుపత్రిలో పార్మసిస్ట్ విధులు నిర్వహించిన చిమ్మి శివకుమార్ సోషల్ మీడియా చెక్కర్లు కొడుతూ అక్రమాలను ప్రశ్నించిన ప్రభుత్వ హాస్పిటల్‌లో పార్మసిగాని చిమ్మి శివకుమార్‌పైన అక్రమ కేసులు, పెట్టి ప్రైవేట్ వ్యక్తులతో దాడి చేసి, బెదిరింపులకు గురి చేస్తున్నారని బీర్ల ఐలయ్య బెదిరింపులకు, తాటాకు చప్పళ్లకు భయపడేది లేదని తొందర్లోనే అంతేకాకుండా నిరుపేదల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన కర్రె వెంకటయ్య సభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం స్థాయికి మించి మాట్లాడడం వారి ఒంటెద్దు పోకడలకు నిదర్శనం అని వారు అన్నారు. నిన్ను రానున్న రోజుల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పి నిన్ను బొందపెట్టే రోజులు తొందరలోనే ఉన్నాయని మరో మారు తీవ్ర స్థాయిలో



మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఆత్మ ఛైర్మన్ జల్లి నరసింహులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, బొడపట్ల రాజు, బొడ మహేష్, పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి విద్యార్థి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఊటూర్ గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడి పుట్ట రామ్‌చరణ్(14)అనే 9వ తరగతి విద్యార్థి మృతిచెందినట్లు సీఐ రాజ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఊటూర్ గ్రామానికి చెందిన పుట్ట తిరుపతి కుమారుడు రామ్‌చరణ్ తన పొలం వద్దకు ట్రాక్టర్ డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటనలో రామ్‌చరణ్ తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందాడు, మరో బాలుడికి గాయాలు అయ్యాయి. మృతుడు రామ్‌చరణ్ పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో చదువుతున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి మృతుడి తండ్రి ఇచిచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. ఒక్కగాను ఒక్క కొడుకు మృతిచెందిన సంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు విన్న పలువురిని కంటతడి పెట్టించాయి.

## ప్రభుత్వ పాఠశాలల్లో సైతం కార్పోరేట్ స్థాయి వసతులు

### దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా విద్యా దినోత్సవం

చిగురుమామిడి, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కార్పోరేట్ స్థాయి వసతులను కల్పించి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుటకు ప్రభుత్వం మన ఊరు మనబడి పేరు మీద లక్షలాది రూపాయలు మంజూరు చేస్తుందని, కనీస సౌకర్యాలను కల్పిస్తుందని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యాదినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపిపి, జడ్పీటిటీసీ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ఎం నర్సయ్య, విద్యాధికారి కె శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటీసీ పెసరి జమున-రాజేశం, ఎస్ఎంసీ చైర్మన్ పత్తిపాక సురేష్, ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయురాలు బీల పద్మ, సీఆర్పీలు ఆంజనేయులు, శ్రీవాణి, అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

గంబీరావుపేట, ప్రభాతవార్త:



గంబీరావుపేట మండలం నర్మాల గ్రామంలో పోచమ్మ బోనాలు మంగళవారం ఘనంగా జరిగాయి. యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్దలతో బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. వర్షాలు బాగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రార్థించారు. బుధవారం దుర్గమ్మ కల్యాణమహోత్సవం పురస్కరించుకుని పోచమ్మ, దుర్గమ్మ బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, యాదవ సంఘ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షకొండలోని జడ్పిహెచ్‌లో డిజిటల్ తరగతులు ప్రారంభం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవంను పురస్కరించుకుని మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో డిజిటల్ తరగతులను సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఎంపిటిసి పొనకంటి వెంకట్, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మెన్ బాలరాజ్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల నిధులు ఖర్చుపెట్టి కార్పోరేట్ స్కూల్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని అనడానికి ఇట్టి డిజిటల్ తరగతి గదులే నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు పూర్వ విద్యార్థి మధుర అన్వేష్ ఎలక్ట్రానిక్ బెల్‌ను అందించినట్లు హెచ్ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు రమేష్, కమిటి సభ్యులు గోదావరి, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల ఎస్సై, ఇబ్రహీంపట్నం తహసీల్దార్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కోరుట్ల ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్, ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా ఇటీవల పదవిబాధ్యతలు స్వీకరించిన రవీందర్‌లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సైకి, ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య -సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం వేడుకలను మానకొండూర్ జడ్‌పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కేజీ నుండి పీజీ విద్యను ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. మన ఊరు, మనబడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేసుకొని వాటి రూపురేఖల్ని మార్చామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి నాణ్యమైన నోట్సు బుక్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఐఎఫ్ఎస్(డిజిటల్)బోర్డులను ప్రారంభించారు. ముందుగా విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగకు ఏర్పాట్లు చేయాలని కమీషనర్‌కి వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పలు మజీద్‌లు, ఈద్గా, కబ్రాస్థాన్‌ల వద్ద ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను మార్కజ్ ఇంతేజామీ కమిటి మిల్లత్-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు కమిటి సభ్యులతో కలిసి ఖుతుబోద్దీన్ వినతి పత్రం అందజేశారు. పండుగ సందర్భంగా మసీద్‌లలో నమాజ్, కుర్బానీ కార్యక్రమం ఉంటుందని మసీదు, కబ్రాస్తాన్ పరిసరాలను శుభ్రం చేసి మసీదుల ముందు ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ఈద్గా వద్ద బక్రీద్ నమాజ్‌కు ఏర్పాట్లు చేయాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా అధ్యక్షులు మహ్మద్ షకీల్, కమిటి ఉపాధ్యక్షుడు సమియోద్దిన్ సల్మాన్, సాదక్, హుస్సేన్, ఈద్గా కమిటి సభ్యులు రహిమోద్దిన్, మదర్, ఫెరోస్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటల మంగళవారం అంగన్‌వాడీ పాఠశాల చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. కాగా మూడు సంవత్సరాల చిన్నారులను అంగన్‌వాడీ పాఠశాలలకు పంపించాలని సర్పంచ్ బొల్లం కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నర్సయ్య, సిఆర్పీ దేవరెడ్డి, పంచాయితీ కార్యదర్శి మోబిన్, అంగన్‌వాడీ టీచర్లు అమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి, విద్యా కమిటి చైర్మెన్ శ్రీనివాస్‌యాదవ్, నర్సయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.కాగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులచే తెలంగాణ సాధించిన నినాదాలతో పలు వీధుల గుండా భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం కళాశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు రంగోలి, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఇటీవల ప్రతిష్టాత్మకమైన ఐఐటిలో సీటు సాధించిన సాతర్ల రఘును శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే కళాశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఇ.నందన (944) ప్రథమ స్థానంలో, ద్వితీయ స్థానంలో (920) ఫర్హాన్ ఖాన్, ఒస భార్గవి (919), సమ్రీన్ ఫాతిమా(918)లకు కళాశాల ఇంచార్జి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ బహుమతులను ప్రదానం చేశారు.

# ప్రపంచంలో పోటీపడే పౌరులుగా తీర్చిదిద్దే సత్తా ఉపాధ్యాయులదే

- ప్రపంచంతో పోటీ పడే విద్యార్థులుగా తీర్చిదిద్దాలి

- రాష్ట్ర మంత్రి కేటీఆర్ - గోరంటాలలో అదనపు తరగతి గదులు ప్రారంభం





**గంభీరావుపేట, ప్రభాతవార్త:** మనిషి అనే మట్టి ముద్దకు విద్యా కుసుమాన్ని అద్ది వారిని ప్రపంచంలోనే పోటీపడే పౌరులుగా తీర్చిదిద్దే సత్తా కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో రూపాయలు 50 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారు తెలంగాణ కావాలి, బంగారు భారతదేశం కావాలి అంటే బంగారు తెలంగాణ ఎక్కడనో లేదు, ఇళ్లలోనే వుందన్నారు. ప్రపంచంలో పోటీ పడే పౌరులుగా తీర్చి దిద్దితే భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తు వుండడంతో పాటు తెలంగాణకు అంతకన్న ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. అందుకు మూలం విద్యా, వికాసమన్నారు. ఇటీవల దేశ వ్యాప్తంగా ప్రకటించిన ఐఐటీ, నిట్, ఎన్ఐటీ ర్యాంకుల్లో ఏ విధంగానైతే మన విద్యార్థులు సత్తాచాటి అగ్రభాగాన నిలిచారో అదే స్ఫూర్తితో ఉపాధ్యాయ, అధ్యాపక బృందం పనిచేసి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 7300 కోట్లతో 26వేల పాఠశాలలను ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని కేజీ టు పీజీ పాఠశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మధ్య తరగతి కుటుంభికులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి ఖర్చుల పాలు కావద్దని అందుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకులు ఆంగ్లంలో మంచి విద్యను అందిస్తున్నట్లు వివరించారు. అడిగిన వెంటనే ఇచ్చి పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు, గ్రామం నుండి ఏ విద్యార్థి ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా ఉపాధ్యాయులు, విద్యాకమిటి ఛైర్మన్లు ఇంటి ఇంటికి వెళ్లి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మరో నాల్గు అదనపు తరగతి గదులు మూడు నెలల్లో నిర్మిస్తానన్నారు. నల్గురు ఉపాధ్యాయులను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడేవున్న కలెక్టర్‌కు సూచించారు. ఏ ఒక్క విద్యార్థి ఇక్కడి నుండి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడంలేదన్న విషయం జిల్లాలో ఆదర్శంగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆర్డీవో శ్రీనివాస్ సర్పంచ్ కొలుముల అంజమ్మ, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్. ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హరిత పురస్కారం అందుకున్న మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ,న్యాయ అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చేతుల మీదుగా హరిత పురస్కారం అందుకున్న మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ బొడ్ల జగదీష్.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీ చేసిన హరిత అభివృద్ధిలో బాగంగా పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

# వాలీబాల్ అకాడమీ ప్రారంభించిన మంత్రి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మిని స్టేడియంలో వాలీబాల్ అకాడమీని మంగళవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వాలీబాల్ అకాడమీని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీల ద్వారా విజ్ఞానం పెంపొందుతుంది

- లైబ్రరీ కేంద్రాన్ని విద్యార్థులు,యువకులు వినియోగించుకోవాలి

- రాఘవపట్నం గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**గొల్లపల్లి,ప్రభాతవార్త :** లైబ్రరీల ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని,లైబ్రరీ కేంద్రాన్ని విద్యార్థులు,యువకులు వినియోగించుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం నూతనంగా నిర్మించిన లైబ్రరీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,అదనపు కలెక్టర్ మంద మకరంద్.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో లైబ్రరీల ఏర్పాట్లు వల్ల పోటీ పరీక్షల విద్యార్థులు నాణ్యమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం వల్ల దూర భారం తగ్గి చదువుపై దృష్టి పెట్టే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.నియోజకవర్గంలో పెద్ద గ్రామంలో లైబ్రరీలు ఏర్పాటుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో లైబ్రరీల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకర్,జెడ్పిటిసి గొస్కుల జలేంధర్,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్‌చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,గొల్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్,పట్టణ అధ్యక్షుడు పడాల జలేంధర్,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,గ్రంథాలయ సమన్వయ సమితి సభ్యులు మారంపల్లి బాబు,గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య,సెక్రటరీ కనకలక్ష్మి,స్పెషల్ ఆఫీసర్ నరసయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్,రైతు సమన్వయ సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,గ్రామ రైతు సమన్వయ సభ్యులు కుంబాల రాజిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చివరి విద్యార్థి వరకు నాణ్యమైన విద్యను అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాలలోని చివరి విద్యార్థి వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, విద్యా వ్యవస్థ నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ విద్యా దినోత్సవ వేడులకు విచ్చేసిన ముఖ్య అతిథులు కలెక్టర్ ఎమ్మెల్యే విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన టిఎల్‌ఎం మేళాను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంగా ప్రభుత్వం మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టిందని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, వచ్చిన మార్పులను వివరించేందుకు జూన్ 2 నుంచి 22 వరకు 21 రోజుల పాటు రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన అధ్యాపకులను, జూనియర్ కళాశాల లెక్చరర్లకు, ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు సన్మానించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 68 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు కలెక్టర్ కాలేజీ బ్యాగ్‌ను అందించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, డిఇఓ మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య తదితరులున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలి




**రామగిరి, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సింగరేణి ఆర్జీ 3 ఎపిఎ ఇన్‌ఛార్జి పర్యావరణ అధికారి బివి సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పన్నూర్ గ్రామ ప్రయాణ ప్రాంగణంలో వాల్ ఆఫ్ కైండ్ నెస్ వద్ద చెత్తను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వేస్ట్‌ను తగ్గించాలని, వీలైనంత వరకు జనపనార, గుడ్డ సంచులను వాడాలని, అదేవిధంగా మనం నివాసం ఉంటున్న ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో డివైపిఎంలు ఎం.రవీందర్ రెడ్డి, కె.మారుతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, సివిల్ సూపర్ వైజర్ యాకుబ్ పాషా తదితరులున్నారు.

